సూర్య
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
12 మంగళవారం, మార్చి 2024 పేజీలు: 08

## కస్తూరి తో ముక్కా రూపానంద రెడ్డి భేటీ



అన్నమయ్య జిల్లా బ్యూరో: రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మాజీ టీడీపీ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ్ నాయుడు ను తిరుపతి నందు కస్తూరి విశ్వనాథ నాయుడు స్వ గృహం నందు మర్యాద పూర్వ కంగా కలవడం జరగింది. ఈ సందర్భంగా రైల్వే కోడూరు టిడిపి రాబోయే ఎన్ని కల్లో చేపట్ట వలసిన కార్య క్రమా లపై చర్చించి, రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలని ఇరువురు కార్య కర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర నాయుడు, సుబ్బరాయుడు నాయుడు, సురేంద్ర నాయుడు, శ్రీధర్ నాయుడు మరియు టీడీపీ పార్టీ నాయకులు స్థానికలు తదితరుల పాల్గొన్నారు.

## ఏసీపీ వలలో
# అవినీతి చేప

### 50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సి సెక్షన్ సూపర్డెంట్



కడప క్రైమ్: కడప కలెక్టర్ కార్యాలయంలో ఏసీబీ వలలో అవినీతి చేప పడింది. ఒక రైతు నుండి భూమి పని చేసేందుకు సూపర్డెంట్ గా పని చేస్తున్న ప్రమీల 50వేలు డిమాండ్ చేయడం అధికారులు వల పని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సి సెక్షన్ లో సూపర్ టెంట్ గా పనిచేస్తున్న ప్రమీలను అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేసి అరెస్టు చేశారు. వియన్ పల్లి మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన శేఖర్ అనే రైతు తన పొలానికి చుక్కల భూములకు సంబంధించిన రికార్డును సరి చేసేందుకు సి సెక్షన్ ఆశ్రయించగా, ఈ చుక్కల భూములను సరి చేసేందుకు ఆ సెక్షన్ లో సూపర్డెంట్ గా పని చేస్తున్న ప్రమీల లక్షా 50 వేలుడిమాండ్ చేయడం,లక్ష 30 వేల రూపాయలకు బేరం కుదుర్చుకొవడం తో, బాధిత రైతు ఏసీబీ అధి కారులను ఆశ్రయించాడు.సోమవారం 50వేల రూపాయలు తీసుకుంటుం డగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అవినీతి చేప ఆట కట్టించారు. ఈమెపై కేసు నమోదు చేసి కోర్టు హాజరు పరిచినట్లు డిఎస్పీ గిరిధర్ తెలియజేశారు.



## రాష్ట్రానికే తలమానికంగా
# పులివెందుల
# అభివృద్ధి

-నియోజకవర్గ పరిధిలో పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవాలు నిర్వహించిన ముఖ్యమంత్రి
-సొంత గడ్డపై మమకారం అనంతమైనది

5 లో




# స్వాగతం అదిరింది

రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి కి ఘన స్వాగతం
ముక్కా రూపానందరెడ్డి పై పూల వర్షం
టిడిపి శ్రేణులు ఉత్సాహం
అభినందనలతో ముంచెత్తిన శ్రేణులు
ముక్కా నీ కలిసిన పంతగాని
గెలుపు తథ్యం అంటున్న ఎంఆర్అర్

5 లో



## విద్యాభివృద్ధికే అధిక నిధులు

-చదువులు తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదు
-విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి
-ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



5 లో

## గంగమ్మతల్లీ ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లీ

జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి
పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి

3 లో



# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- టూ టౌన్ సీఐ యువరాజు,ధాత్రి పౌండేషన్ స్వాతి**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని టూ టౌన్ సీఐ యువరాజు,ధాత్రి పౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణిలు సూచించారు.సోమవారం నీరుగట్టు వారిపల్లె లోని సాయివిద్యానికేతన్ హైస్కూల్ నందు 50 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓటీఎఫ్ కెనడా వారి సౌజన్యంతో పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మదన పల్లి టూటౌన్ సిఐ యువరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి, కాకుండా ఇష్టపడి చదివితే మంచి మార్కులు సాధించవచ్చునన్నారు.ప్రతి ఒక్కరూ లక్ష్యాలను ఎంచుకొని,ఆ లక్ష్యాలను చేరుకోవడానికి ప్రణాళికబద్ధంగా చదవా లన్నారు. అలాగే 10వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికి శు భాకాంక్షలు తెలిపారు.ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల మంచి పేరు తీసుకురావాలన్నారు.అనంతరం సాయి విద్యానికేతన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మోడెం శ్రీనివాస రావు మాట్లాడు తాను ప్రతి విద్యార్థి తాను అనుకున్న లక్ష్యాన్ని చేరే వరకు కష్టపడి చదవా లన్నారు. ధాత్రి ఫౌండేషన్ పిల్లలు అందరికి పరీక్ష సామాగ్రి అందజేయడం అభినంద నీయని, దీనిని ప్రతి ఒక్కరూ కూడా సద్వినియోగం చేసుకువా లన్నారు. అనంతరం ధాత్రి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ శంఖారపు స్వాతి మాట్లాడుతూ, పేద పిల్లల విద్యాభివృద్ధి కోసం ఎపుడు ధాత్రి ఫౌండేషన్ ముందుం టుందని, ప్రతి సంవత్సరం దాదాపు 2000 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని.అందులో భాగంగా ఈ ఏడాది మొదటి విడతగా సాయి విద్యానికేతన్ హైస్కూల్ నందు అంద జేయడం జరిగిందన్నారు.పిల్లలు అందరూ చక్కగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలు పెంచా లన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ రైటర్ రామ్మూర్తి,పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మా కుటుంబాన్ని ఆదుకోండి

## మా పాప బ్రతికించండి

## నిరుపేద కుటుంబం వేడుకోలు



సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం మండలం జంగాలపల్లి గ్రామ పంచాయతీ యానాది కాలనీలో నివాసమున్న ఓ నిరుపేద కుటుంబ అభాగ్యు రాలు లక్ష్మమ్మ నా కన్న కూతురు అనారోగ్యాలతో రిమ్స్ లో మృత్యు వాత పడిందని వారి కుమార్తె మహాలక్ష్మి(8) పుట్టుకతో నడవలేని పరిస్థితి వచ్చిం దని, ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ కార్యక్రమాలు మాకు అందడం లేదని, మా మనవరాలు మహాలక్ష్మి పరిస్థితిపై స్వచ్ఛంద సేవా సంస్థలు దాతలు ముందుకు వచ్చి వైద్య పరీక్షల కోసం ఆదుకోవాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మా మనవరాలు తండ్రి వదిలిపెట్టి వెళ్లిపోయాడని అన్ని నేనే చూసుకుంటున్నానని కుటుంబ పోషణ బరువైపోయిందని, మనసున్న దాతలు స్పందించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె వేడుకున్నారు.

# ఎన్నికల బాండ్లను బహిరంగపరచాలి

**సిపిఎం డిమాండ్.**

**రాజంపేట ఎస్ బి ఐ, బ్యాంకు వద్ద ధర్నా**



రాజంపేట మేజర్‌న్యూస్ :కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, 2019లో ఎన్నికల బాండ్లను, స్కీమును ప్రవేశపెట్టిందని. అవినీతిని, చట్టబద్ధం చేయ డమే, దీని పని అని, దీన్ని సిపిఎం పార్టీ. తీవ్రంగా వ్యతిరేకించిందని. సుప్రీం కోర్టు కూడా ఏకపక్షంగా చేసిన నిర్ణయం రద్దు చేయాలని, ఆదేశిం చింది. ఇప్పటి వరకు, ఎవరు ఏ కంపెనీ విరాళాలు ఇచ్చాయో, సుప్రీం కోర్టుకు సమర్పించాలని, ఆదేశించింది. మార్చి ఆరులోగా, వివరాల సమర్పిం చాలని, సుప్రీంకోర్టు కోరగా, జూన్ 30 వరకు, గడువు కావాలని, ఎస్ బిఐ కోరింది. ఎస్బిఐ ని అడ్డం పెట్టుకొని, బిజెపి కేంద్ర ప్రభుత్వం నాట కాలు ఆడుతుందని, సిపిఎం జిల్లా నాయకులు విమర్శిం చారు. ఈ ఐదు సంవత్స రాలలో, బిజెపి పార్టీకి, గుత్తా పెట్టుబడుదారుల నుండి, 6500 కోట్లు పైగా విరాళాలు వచ్చాయని, దేశ సంపదను, ప్రధాన నరేంద్ర మోడీ, తాకట్టు పెట్టి నందుకే, అంత మొత్తంలో విరాళాలు ఇచ్చారని తెలిపారు. ఇది చట్ట వ్యతిరేకం అన్నారు. 21 రోజులు ఎస్బిఐ కి సుప్రీం కోర్టుకు గడువిచ్చిన, 116 రోజులు ఎస్బిఐ కోరింది అంటే, ఎన్నికల ముగిసిన తర్వాతే, వారి బాగోతం, బయట పడుతుందని, అవినీతి పార్టీ నీ కాపాడాలని, ఎస్బిఐ ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. మార్చి 13 లోపల, ఎన్నికల కమిషన్, బహిరంగ పరచాలని, సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. ఒక సిపిఎం పార్టీ మాత్రమే, పెట్టబడదారుల విరాళాలను, బహిష్కరించిం దన్నారు. తక్షణమే ఎన్నికల బాండ్లు బహి రంగ పరచాలని డిమాండ్ చేశారు. రాజంపేటలో సోమ వారం, సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, ఎస్,బిఐ, బ్రాంచ్ వద్ద ధర్నా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో, సిపిఎం పార్టీ, జిల్లా కమిటీ సభ్యులు, సిహెచ్ చంద్ర శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు, రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు, పందికాళ్ళ మణి, సిపిఎం నాయకులు పార్టీ నాయకులు, సి.హరి ప్రసాద్, షేక్. భూరాన్, తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులు క్రమం తప్పకుండ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్: మండలం లోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా హనీఫ్ బాబా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం జరిగినది. డా.. జ్యోతి కాన్పులు, స్త్రీ వ్యాధి వైద్య నిపుణురాలు తల్లీ పిల్లల హాస్పిటల్ ప్రొద్ద టూరు వారు 31మంది గర్భవతులకు పరీక్షలు సేవలు సలహా సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ను మాజీ ఎమ్మెల్యే ఎన్. వరద రాజుల రెడ్డి సందర్శించి గర్భవతులకు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 102,108 వాహనంలో హై రిస్క్ ప్రెగ్నెంట్ ను ఇంటి వద్ద నుండి కేంద్రం కు తీసుకొని వచ్చి ఐరన్ సుక్రోస్ వైద్య చికిత్స చేసి ఇంటి వద్ద కు డ్రాప్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సీ హె చ్ ఓ కృష్ణమ్మ, అప్తాలమిక్ ఆఫీసర్, తేజ, సూపర్ వైజర్, బి ఏ వర ప్రసాద్, పీహెచ్సీ స్టాఫ్,సీ హె చ్ ఓ లు,గౌతమి, గంగాధర్ ఆరోగ్య కార్యకర్త నాగ సుహాసిని అరుంధతి డి ఈ ఓ ప్రసన్న ఆశా కార్యకర్తలు, బాల నాగమ్మ, లక్ష్మి దేవి, ప్రభావతి, నాగలక్ష్మి వరలక్ష్మి,శ్రీదేవి, నాగలక్ష్మి, అనురాధ, భాగ్యమ్మ శివ జ్యోతి పాల్గొన్నారు

# గుత్తావారిపల్లితండాలో పోలీసులు నాకాబందీ...



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండలంలోని చౌడ సముద్రం పంచాయతీ కనికలతండా, గుత్తావారిపల్లితండాలలో సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి 8 గంటల వరకు సీఐ తమ్మిశెట్టి మధు, ఎస్సై తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఎస్ఎస్ బి బలగాలతో కార్డెన్ సర్చ్ నిర్వ హించారు. ఈ నాకా బందీలో భాగంగా పోలీసుల హడావుడితో ఉలిక్కిపడిన గ్రామస్తులు నాకాబందీ అని విషయం తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు. గ్రామంలో అనుమానిత వ్యక్తుల ఇంటిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సందర్భంగా గ్రామాలలో చిన్న చిన్న విషయాలకే మనస్పర్ధలు పెంచుకొని,గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని గ్రామాలలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనబడిన ఎటువంటి విషయాలైనా తమ దృష్టికి తీసుకురావాలని, సీఐ తమ్మిశెట్టి మధు తెలిపారు.

# ఇసుక పుణ్యామా అని ప్రజల్లో తిరగలేక పోతున్నాం

**వైసీపీ పార్టీ నాయకులు పల్లె రామకృష్ణారెడ్డి**





సిద్ధవటం, మేజర్ న్యూస్: ఇసుక రీచ్ ల వల్ల బయట తిరగలేక పోతు న్నామని, వైసిపి ప్రభు త్వానికి ఇసుక వల్లే చెడ్డ పేరు వచ్చిందని వైసీపీ నాయ కులు పల్లె రామ కృష్ణారెడ్డి తెలియ జేశారు. సోమ వారం ఆయన మాట్లా డుతూ మా గ్రామ పంచాయతీలో ఇసుక రీచ్ వల్ల చాలా ఇబ్బంది పడుతున్నా మని, పెన్నా నది నుండి ఇసుక తీసుకోవడం కాకుండా గ్రామంలోకి వెళ్లే రహదారి లోకాజ్వే వద్ద పూడికలు తీయడం వల్ల పంట పొలాల దెబ్బతిని పోతున్నాయని, లోకాజ్వే పూర్తిగా దెబ్బతిని పోయిందని వైసిపి నాయకులు పల్లె రామకృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామ పంచాయతీలో పూర్తిగా వ్యతిరేక ఉందని ప్రజల్లోకి ఇసుక పుణ్యమా అంటూ వెళ్లలేక పోతున్నా మని, మీ ధోరణి మారకపోతే మేము ఏమి చేయలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అసౌకర్యం కలిగే విధంగా చేస్తున్నారని గతంలో ప్రతిపక్ష నాయకులు చెంగల్ రాయుడు ఇసుక వాహనాలు అడ్డుకున్నా కూడా ప్రయోజనం లేకుండా పోయిందని, ఇసుక గురించి ప్రజా సమస్యలపై ఎవరికి చెప్పు కున్నా కూడా ఫలితం శూన్యమని, రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా తెలియడం లేదని, నేను పార్టీకి వ్యతిరేకం కాదని ప్రజా సమస్యలపై పోరా డుతూ ఉన్నానని తెలియజేశారు. జంగాలపల్లి గ్రామంలో ఇసుక పుణ్యమా అంటూ కొంతమంది దళిత వ్యక్తులు కాళ్లు చేతులు పోగొట్టు కున్నారని, వాళ్ల పరిస్థితి ఘోరంగా ఉందని ఇసుక రవాణా రద్దు చేయకపోతే మా గ్రామ పంచాయతీలో పూర్తిగా వ్యతిరేకత వస్తుందని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇసుక క్వారీ వల్ల రహదారులు పూర్తిగా దెబ్బతినిపోయాయని లోకాజ్వే పై నుండి మితిమీరిన వాహనాలు వెళు తున్నాయని కూలిపోవడానికి సిద్ధంగా ఉందని ఇప్పటికైనా ఇసుక యజమాన్యం ధోరణి మారకపోతే ప్రజలే బుద్ధి చెప్తారని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# బోర్లలో అడుగంటిన నీరు

## పంటలపై రైతుల్లో సన్నగిల్లిన ఆశలు..

## ఈ వేసవి గడిచేదెలా?

## పంటలు సాగు చేసేదెలా?



## ఆందోళనలో రైతులు



దువ్వూరు, మేజర్ న్యూస్: దువ్వూరు మండలంలో బోరు బావుల కింద విస్తారంగా సాగైన నువ్వుల,కొర్ర , వేరుశనగ పంటలు పూర్తిగా ఎండి పోతున్నాయి. మండలంలోని పలు గ్రామాలలో బోరు బావుల్లో నీరు అడుగంటి పోవడంతో రైతులు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. అక్కడక్కడ కొన్ని బోరు బావుల్లో కొద్దిపాటి నీరు వస్తుంటే పంట పొలాలకు నీరు కడుతున్నారు. దింతో పంట దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.వేసవిలో నాలుగు రూపాయలు ఆదాయం వస్తుందని ఆశించిన నువ్వు,కొర్ర ,వేరుశనగ పంటల రైతులకు నోట్లో వెలక్కాయ పడినట్లు, ఈ సంవత్సరం బోరు బావులు నీళ్లు రాకుండా ఎండిపోవడంతో పంటలుదెబ్బతింటున్నాయి. ముఖ్యంగా మండల పరిధిలో వరి పంట తర్వాత నువ్వు పంటను సాగు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని రైతులు విస్తారంగా పంటను సాగు చేయడం జరిగింది. మండల పరిధిలోని చింతకుంట, రామాపురం ,కటిక పల్లె, ఎల్లాల కొట్టాలు ,గుడిపాడు ,గొల్లపల్లె, మనే రామ్ పల్లె, చల్లబసాయపల్లె, చిన్న సింగన పల్లె, పెద్ద సింగన పల్లె, మదిరేపల్లె, బాలాయపల్లె, నీలాపురం, దాసరి పల్లె, రామ్ సాయి నగర్ , మూడిండ్ల పల్లె, చిన్న బాకరావుపేట, జిల్లెల్ల, కానగూడూరు తదితర గ్రామాలలో రైతులు కొర్ర, నువ్వు , వేరుశనగ పంటలు బోరు బావల కింద సాగు చేశారు.మండలం లోని గ్రామాల్లో దాదాపు ఒక వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో వేరుశనగ,3 వేల ఎకరాలలో కొర్ర,800 ఎకరాలలో నువ్వు పంటలను సాగు చేయడం జరిగిందని రైతులు తెలిపారు. కొంత పంట పూత దశలో ఉంది. మరి కొన్ని పంటలు చాలా వరకు దెబ్బతిన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పంట పెట్టుబడి ఎక్కువ అయిందని రైతులు పేర్కొంటున్నారు. అలాగే కుందూనది ప్రాంత గ్రామాలలో చాలామంది రెండో పంట వరిపంటను సాగు చేశారు. నీరు లేక వరిపంట కూడా దెబ్బతింటోంది. మాచనపల్లె ,నేలటూరు, పెద్ద జొన్నవరం తదితర కుందూనది ప్రాంతాల్లోని గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. కుందూనదికి నీరు విడుదల చేస్తే పంటలకు నీరు కట్టుకుంటామని రైతన్నలు తెలుపుతున్నారు .గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో ఎండాకాలంలో బోరు బావులు అడుగండిపోయాయి . రైతులను కోలుకోలేని విధంగా దెబ్బతిసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత 50 సంవత్సరాల నుంచి ఇంత కరువు రాలేదని, అందువల్లనే భూగర్భ జలాలు అడుగంటి పోయాయని గ్రామీణ ప్రాంత పెద్దలు తెలుపుతున్నారు. లేనివిధంగా మండల ,జిల్లా వ్యవసాయ అధికారులు రబీలో వేసుకున్న పంటలు చాలా దెబ్బతినడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు నష్టపరిహారం వచ్చేటట్లు చూడాలని రైతన్నలు కోరుతున్నారు. పేరుకే రైతే రాజు అని రాజకీయ నాయకులు ప్రసంగాలు చేయడం తప్ప రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదని రైతులు అంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, వెంటనే ఎకరాకు 20 వేల రూపాయలు నష్టపరిహారం వచ్చేటట్లు చూడాలని రైతులు, రైతు సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఎస్ బి ఐ ఎన్నికల బాండ్ల వివరాలు వెంటనే బహిర్గతం చేయాలి-సిపిఎం

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని రంగసముద్రం ఎస్ బి ఐ బ్యాంక్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ఎన్నికల బాండ్లు వివరాలు బయట పెట్టాల్సిందే అని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా .సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నికల బాండ్లు వివరాలను సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం తక్షణమే బహిర్గతం చేయాలన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకు %ాదీ×% సిబ్బందిని ఆదేశించాలని 80 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు ఎన్నికల సంఘాన్ని కోరడం జరిగిందని అలాగే ఎస్బిఐ కి ఓ బహిరంగ లేఖ రాయడం జరిగిందని వారన్నారు. ఎస్ బి ఐ ఈ బాండ్ల సమాచారం అంతా అందజేసేంతవరకు 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించరాదని వారు ఆ లేఖలు రాశారుఅనీ వారున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువును ఎస్బిఐ ఉల్లంఘించిన నేపథ్యంలో ఈ లేఖ వెల్లడైందని వారన్నారు .ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించి మార్చి 6తేదీ కల్లా ఈ వివరాలను ఎన్నికల సంఘానికి అంద జేయాలని సుప్రీంకోర్టు ఆదేశించగా ఈ గడువు ముగియడానికి ఒకరోజు ముందే అంటే ఎన్నికల బాండ్లను రద్దు చేసిన 17 రోజుల తర్వాత ఎస్బిఐ తమకు జూన్ 30వరకు గడువు కావాలంటూ సుప్రీంకోర్టుకు దరఖాస్తు చేయడం ఎంత మాత్రం సమర్ధనీయం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారని వారన్నారు. ఈ లేఖపై సంతకాలు చేసిన వారిలో ఐఏఎస్ (రిటైర్డ్ )అనిత అగ్నిహెూత్రి, సామాజిక న్యాయం సాధికారత శాఖ మాజీ కార్యదర్శి జి బాలచంద్రన్, పశ్చిమబెంగాల్ మాజీ అదనపు చీఫ్ సెక్రటరీ గోపాలం, బాలగోపాల్ బొగ్గు శాఖ, మాజీ కార్యదర్శి రాజా బెనర్జీ తదితరులు ఆ లేఖ పై సంతకాలు చేశారని వారన్నారు. SBI 48 కోట్ల ఖాతాలు కలిగిన ఉన్నత స్థాయిలో డిజిటలేషన్ జరిగిన దేశంలోనే అతిపెద్ద బ్యాంకు ఎస్బిఐ అన్నారు. అసలు ఈ బాండ్లు సమాచారం మొత్తం ప్రక్రియను 10 నిమిషాల కన్నా ఎక్కువ పట్టదని థామస్ ఫ్రాంకో మాజీ ఆర్థిక కార్యదర్శి సుభాష్ వంటి బ్యాంకింగ్ రంగ నిపుణులే చెప్పారని ఆయన అన్నారు. వీరు ఏ రాజకీయ పార్టీకీ




అనుబంధంగా లేరని ఆయనన్నారు. నిష్పక్షపాతంగా, తటస్థత పట్ల నమ్మకం, భారత రాజ్యాంగం పట్ల నిబద్ధత కలిగిన వార అని ఆ లేఖలో రాశారనిఆయన్నారు సార్వత్రిక ఎన్నికల్లో తాము సమాచారం అందించమని %ాదీ×% చెప్పడం చూస్తుంటే అధికారంలో ఉన్న %దీజీ%ప్రభుత్వంపై ఎలాంటి విమర్శలు రాకుండా కాపాడేందుకు %ాదీ×% ఒక కవచంలా వ్యవహరిస్తూ ఉన్నట్లు కనిపిస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘానికి13వతేదిలోపల బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు కార్యక్రమంలో %జూవీ% మండల కమిటీ సభ్యులు షేక్ గౌసియాభేగం, బీబి, లూర్దుమేరి, సుందరయ్య, బొజ్జా చిన్నయ్య,రవి, రత్నం, వెంకటలక్ష్మమ్మ, ఓబులమ్మ, లక్ష్మమ్మ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీ మైదుకూరు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గా నరసింహులు నియామకం



మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు మైదు కూరు నియోజక వర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గా నానుబాల నరసింహను నియ మిస్తూ ప్రకటన విడుదల చేయడమైనది .తెలుగుదేశం పార్టీ లో అనేక సంవత్స రాలుగా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ తనకు మా నాయకుడు పుట్టా సుధాకర్ యాదవ్ తగిన గుర్తింపు ఇవ్వడం పట్ల సంతో షంగా ఉందని ఆయ నకు కృత్ఞతలు తెలిపారు. తనకు పదవీ రావడానికి సహకారం అందించిన నాయకులకు ఎళ్ళవేళల రుణపడి ఉంటానని అన్నారు.

పేజీ తరువాయి

## గంగమ్మతల్లీ ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లీ

లక్కిరెడ్డిపల్లె,మేజర్‌న్యూస్: అనంతపురం గంగమ్మ తల్లీ ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లీ అంటూ వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి లు ప్రార్థించారు. లక్కిరెడ్డిపల్లె అనంతపురం గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి తదితర నాయకులుతో కలసి అమ్మవారికి శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి లు ప్రత్యేక పూజలు గావించారు. మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డిఅమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఆలయానికి విచ్చేసిన నేతలకు ఆలయ కమిటీ , ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పూజారులు నేతలకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

## అనంతపురం గంగమ్మ ఆలయ ఖ్యాతిని మరింత పెంపొందిస్తాం

### ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి

అనంతపురం గంగమ్మ ఆలయ ఖ్యాతిని మరింత పెంపొందిస్తామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి లు అన్నారు.పూజల అనంతరం శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ ఆలయ అభి వృద్ధికి కృషి చేస్తున్నా మన్నారు. అనంతపురం గంగమ్మ జాతర అత్యంత వైభ వంగా జరుగు చుండడం హర్షదాయక మన్నారు. జాతర విజయ వంతానికి కృషి చేస్తున్న ఆలయ కమిటీ, దాతలు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంఘాలు, స్థానిక గ్రామాల ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడికోట సందీప్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మురికినాటి రెడ్డెయ్య, మాజీ ఎంపీపీ అంబా బత్తిన రెడ్డెయ్య, ఉప మండల అధ్యక్షుడు సమరసింహారెడ్డి, మాజీ చైర్మన్ సామాల. నరసింహారెడ్డి , సర్పంచ్ లు వెంకటనారాయణ రెడ్డి, గడ్డం కళ్యానీ ప్రభాకర రెడ్డి, ఆలయ ప్రత్యేక అధికారి రవీంద్ర రాజు, ఆనంద విజయకుమార్, ఉప సర్పంచ్ లు రాజబాబు, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల దాహార్తి తీరుస్తున్న మానవత సంస్థ



లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్: రాయలసీమకి తలమానికమైన లక్కిరెడ్డి పల్లి శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ జాతర సందర్భంగా మానవతా సంస్థ వ్యవస్థాపకులు యన్ రామచంద్ర రెడ్డి సోమవారం గంగమ్మ జాతరలో భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో పాటు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక యాజమాన్యం తో కలిసి ఉచిత త్రాగు నేరు, మజ్జిగ కేంద్రాన్ని ప్రారంబించి భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయచోటి లక్కిరెడ్డి పల్లి మానవత శాఖల చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి ,ఏ ఎస్ బాలసుబ్రమణ్యం,ే కంద్ర కమిటీ సభ్యులు వై.ప్రసాద్ యాదవ్,మాట్లాడుతూ మానవతా తో పాటు జాతరలో త్రాగునిరు, మజ్జిగ, భక్తులకు అందించిన అయ్యప్ప సేవాసమితి, జర్నలిస్టులు సేవాసమితి ఉచితంగా అందించారు ఉమ్మడి జిల్లా ల కార్యదర్శి ఆర్ శివయ్య,అధ్యక్షులు రమణారావు, ఇ ఓ రవీంద్రరాజు, .డైరెక్టర్ ఈ వి చైతన్య రెడ్డి,గంగమ్మ దేవాలయం మాజీ చైర్మన్ సామల నరసింహా రెడ్డి, రాయచోటి అధ్యక్షులు చింతరెడ్డి వెంకట్రామి రెడ్డి ,జిల్లా కమిటి సభ్యులు ఆనంద రెడ్డి ,మాజీ అధ్యక్షులు వెంకటేష్ రక్త నిధి సభ్యులు పక్కి రయ్యా తో పాటు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తేజశ్రీ ,అసిస్టెంట్ మేనేజర్ చంద్ర మౌళి , బ్యాంక్ సిబ్బందిసాయి ప్రతాప్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయ ర్యాంకర్లకు సత్కారం - ఎమ్మెల్యే రఘురామి రెడ్డి

మైదుకూరు, మేజర్‌న్యూస్ : యోగి వేమన యూనివర్సిటీ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను ఎమ్మెల్యే గౌరవనీయులు ఎస్. రఘురామిరెడ్డి సత్కరించారు. ప్రతి విద్యార్థికి రూ. 10,000 నగదు బహుమతిగా వారి అంకితభావం మరియు కృషికి ప్రశంసా చిహ్నంగా అందించారు. ఇటీవల ముగిసిన పరీక్షలలో, మైదుకూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఈ క్రింది విద్యార్థులు అసాధారణమైన విద్యా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. మరియు వారి ఆదర్శవంత మైన పనితీరుకు గుర్తింపు పొందారు 1వ సెమిస్టర్ బిఎస్సీ బోటనీ లో కె . సుజిత 10/10 పాయింట్స్‌తో యూనివర్సిటీ మొదటి ర్యాంక్‌ను సాధించింది. 3వ సెమిస్టర్ బిఎస్సీ బి.జెడ్‌సి విభాగంలో ఆర్. ఆయేషా 9.95/10 పాయింట్స్ తో యూనివర్సిటీ మొదటి ర్యాంక్‌ను కైవసం చేసుకుంది. అలాగే ఎస్. స్వరూప 9.73/10 పాయింట్స్ తో యూనివర్శిటీ రెండవ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా మైదుకూరు ఎమ్మెల్యే రఘురామి రెడ్డి అద్భుత విజయాలు సాధించినందుకు విద్యార్థులను అభినందించారు. వారి విద్యా విషయాలలో రాణించటానికి నిరంతరం కృషి చేయాలని వారిని ప్రోత్సహించారు. అకడమిక్ మరియు ప్రొఫెషనల్ రంగాలలో విజయం సాధించడంలో వారి కృషి, అంకితభావం మరియు పట్టుదల యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. అధ్యాపకులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు మార్గ దర్శకులు అని వారిని ప్రశంసించారు. మైదుకూరు విద్యార్థుల అన్నీ రంగాలలో రాణిచాలని, సైంటిస్ట్స్ గాను బ్యూరోక్రాట్స్ గాను,



ఐ ఏ ఎస్ , ఐ పి ఎస్ లు గా, రాణిచాలిని ఆకాంక్షి0చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్ది రెడ్డి నారాయణ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి గారెకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మా విద్యార్థుల కృషి ని గుర్తించి ప్రోత్సహించి నందుకు కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు శ్రీ అయ్యవారు రెడ్డి, శ్రీ సుబ్బారాయుడు, శ్రీ రాధారం, డాక్టర్ పి వి కృష్ణా రెడ్డి, చెన్నరాయుడు, అనురాధ,శివ కేశవ తదితరులు పాల్గొన్నారు.

## జీతం ప్రభుత్వనీది.. పని చేసేది ఎమ్మెల్యే ఇట్లోనా !

### మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్, మేజర్‌న్యూస్: స్థానిక పట్టణంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆయన కార్యక్రమంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఇంట్లో పని వాళ్ళు, డ్రైవర్, వైసిపి సోషల్ మీడియా, మున్సిపాలిటీ వారు డ్రైవర్ హరిబాబు, వెంటకటేశ్వర్లు, శివారెడ్డి, సంపత్ కుమార్, ప్రభావతి మహిళా ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపాలిటీలో రెండు చోట్ల జీతాలు తీసుకోనుచున్నారనీ పేర్కొన్నారు. ఈ నాలుగు సంవత్సరాలుగా ఈ 5 మంది ప్రజలు కట్టిన పన్నులతో జీతాలు తీసుకొంటూ ఎమ్మెల్యే ఇంట్లో పని చేస్తున్నారన్నారు. ఇది తన ఆస్థిలాగా మున్సిపాలిటీనీ ఎమ్మెల్యే రాచమల్లు వాడు కొంటున్నారనరి తెలిపారు. మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి పనులు కూడా ఒకే వ్యక్తి పేరుతో కాంట్రాక్టు పనులు చేస్తున్నారని తెలిపారు. అధికారులకు నేరుగా ఏ కౌన్సిలర్ సమస్యలు చేప్పుకునే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు, అయన బావ మరిది మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి ఒక నియంతల ఉన్నారని తెలిపారు. వార్డులలో వాలంటీరిలను, ప్రభుత్వ వైన్ షాప్ లలో ఉద్యోగులను ఎన్నికల ప్రచారానికి వినియోగించు కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ జీతాలతో పనిచేసేవారు రాజకీయ పార్టీ ప్రచారానికి పనిచేయడం సరియైనది అవునో కాదో ప్రభుత్వ ఉద్యోగులే నిర్ణయం తీసుకోవాలాని అన్నారు. ప్రజలు కూడా అన్ని విషయాలు అలోచించి ఎన్నికలలో నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, గంటా వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ వెంకటకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి.టెక్ విద్యార్థి నంద కుమార్‌కు ల్యాప్ టాప్ వితరణ

### వెలుగు సెక్రెటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్: తిరుపతి సమీపంలోని శ్రీవిద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎ.నంద కుమార్ ప్రతిభను,తెలివితేటలను గుర్తించి వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి ఉచితంగా ల్యాప్ టాపును అందజేశారు. అన్నమయ్య జిల్లా,బి.కొత్తకోట మండలం,బండారువారిపల్లి గ్రామ పంచాయతీ,పెద్దపల్లిలో నివాసముంటూ,వ్యవసాయ కుటుంబీకులయిన ఎ.శ్రీనివాసులు,సుమతీల కుమారుడు ఎ.నంద కుమార్,తిరుపతి (మోహన్ బాబు) శ్రీవిద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ చదువుతున్న విద్యార్థి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి వెలుగు సంస్థ ప్రాంగణంలో సోమవారం ఉచితంగా ల్యాప్ టాపును అందజేశారు. ఈ సందర్భంగా ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని,వారికి సరైన ప్రోత్సాహం లేక వెనుకబడి పోతున్నారన్నారు. నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహాయ,సహకారాలు అందజేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## జగన్ మోహన్ రెడ్డికి అర్హత లేదు పోతుగుంట



రాజంపేట, మేజర్‌న్యూస్ : మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపే అర్హత జగన్ మోహన్ రెడ్డికి లేదని పోతుగుంట రమేష్ నాయుడు విమర్శించాడు. సోమవారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో మహిళలకు శుభాకాంక్షలు తెలిపే అర్హత మీకు ఎక్కడిది అని జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించాడు. సంపూర్ణ మద్యనిషేధం చేస్తానని ఇచ్చిన హామీని తప్పడమే కాక నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు అమ్ముతూ జనాల ఇల్లు, ఒళ్లు గుల్ల చేసి, ప్రాణాలు తీసి అక్కచెల్లెమ్మల సౌభాగ్యాన్ని తుడిపేశాడు. గుంతలు, అధ్వానపు రోడ్లకు మరమ్మతులు చేయకుండా ఎంతో మంది తల్లులకు కడుపుకోత మిగిల్చారు. జీతాలు పెంచమని అడిగిన అంగన్వాడీ మహిళల గొంతును నిర్దాక్షిణ్యంగా అణచివేశారు. సుగాలి ప్రీతి లాంటి అమాయక ఆడపిల్లలు కామాంధులకు బలైపోతే నిందితులను శిక్షించడం మరిచిపోయారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర, రాజం పేట మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ పి మహేష్, బిజెపి నాయకులు రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి బెయిల్ మంజూరు

### ఆనందోత్సాహాలలో అభిమానులు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : వైఎస్ వివేకా హత్య కేసు లో నిందితుడు గా ఉన్న దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి కి సోమవారం హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో పులివెందుల పట్టణంలో ఆయన అభిమానులు, స్నేహితులు, లింగాల మండలం వెలిదండ్ల గ్రామానికి చెందిన రమేష్ రెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, నాగేంద్రారెడ్డి, దూదేకుల సన్న కార్పొరేషన్ చైర్మన్ రసూల్, చంద్రశేఖర్ రెడ్డి, జస్వంత్ రెడ్డి, మహి, నాయకులు, అభిమానులు పట్టణంలోని పొలం గల సర్కిల్ వద్ద బాణా సంచాలు పేలుస్తూ దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డికి బెయిల్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. న్యాయం మా వైపు ఉందని న్యాయము ఎప్పటికైనా గెలుస్తుందని వారన్నారు. అలాగే బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో కోళ్ల భాస్కర్, సూరి, టెంకాయల రాము, కగేశ్వర్ , శంకర్ఆధ్వర్యంలో బాణాసంచాలు పేలుస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి వేలు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి,వీర, నాగరాజు, టెంకాయల రాము, సంపత్, గంగిరెడ్డితదితరులు పాల్గొన్నారు.

## అందిన సంక్షేమం, జరిగిన అభివృద్ధి గుర్తించి ఓటేయండి : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు అందిన సంక్షేమం, నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి, తమ స్థానిక నాయకులు చేసిన లబ్ధిని గుర్తించి ప్రజలు ఓటేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన 23వ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా 34 వార్డులో ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘువేంద్ర రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34వ వార్డులో దాదాపు 34 కోట్ల రూపాయల మేర సంక్షేమం, కోటి 40 లక్షల రూపాయల మేర అభివృద్ధి జరిగిందని ఈ రకంగానే నియోజకవర్గంలో కూడా చేశామని వివరించారు. పేద, మధ్య తరగతి ప్రజలకు వైసీపీ ప్రభుత్వం అనుకూల ప్రభుత్వమని తెలిపారు. వారంతా ఏకపక్షంగా తమకే మద్దతు తెలుపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ నాయకులు పాతకోట బలరామిరెడ్డి, రాగ నరసింహ రావు, ముఖ్య నాయకులు షేక్ అక్రమ్, షేక్ ఖాజా పీ( కెపి బిల్డర్స్) గజ్జల కళావతి, నాగ శయన తదితరులు పాల్గొన్నారు.



# స్వాగతం అదిరింది

మొదటి పేజీ తరువాయి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా నూతనంగా నియమితులైన ముక్కా రూపానందరెడ్డీ మొదటి సారిగా రైల్వే కోడూరు నియోజక వర్గంలో అడుగు పెడుతున్న సందర్భంగా టీడీపీ శ్రేణులు,అభిమానులు చూపిన స్వాగత సంబరాలు అదిరిపోయాయి. రాజంపేట రైల్వే స్టేషన్ లో దిగిన సమయం నుండి ముక్కావారిపల్లి ఆయన ఇంటికి వెళ్ళే వరకూ అడుగడుగునా ప్రజలు, టీడీపీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. బానా సంచ పేలుస్తూ జై ముక్కా అంటూ సంబరాలు చేసుకున్నారు. అలాగే భారీ కాన్వాయి తో రాజంపేట నుండి ఘన స్వాగతం పలికారు. మొత్తానికి ఇన్చార్జి గా ఎం అర్ అర్ రైల్వే కోడూరు నియోజక వర్గం లో అడుగు పెట్టడం తో టీడీపీ శ్రేణులలో ఉత్సాహం కనబడుతుంది.

## ముక్కావారిపల్లి లో కోలాహలం

రైల్వే కోడూరు ఇంచార్జ్ నియమితులై మొదటిసారిగా ముక్కావారి పల్లి కి రూపానందరెడ్డి రావడంతో ఆ ప్రాంతమంతా కొలాహలం గా మారింది. వచ్చిపోయే కార్యకర్తలు, నాయకులతో పండగ వాతావరణం కనిపించింది. వచ్చిన ప్రతి ఒక్కరినీ కలుస్తూ వారితో ఫోటోలు దిగుతూ కలిసి పని చేసి విజయం సాధిద్దాం అంటూ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు.అలాగే అతి త్వరలో గ్రామ గ్రామాన ప్రజలతో మమేక మవుతానని,నియోజక వర్గ ప్రజలకు అతి త్వరలో మంచి జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## ముక్కా కి పలువురి శుభాకాంక్షలు

రైల్వే కోడూరు నూతన టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డిని పలువురు నాయకులు కలిసి అభి నందనలు తెలియ జేశారు. టిడిపి రాష్ట్ర సాంస్కృతిక శాఖ విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తో పాటు ఐదు మండలాలకు చెందిన పలువురు నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్ఆర్ మాట్లాడుతూ ప్రస్తుతం రైల్వే కోడూరు టీడీపీ కంచుకోట అని,బలమైన క్యాడర్ ఉందని,పార్టీ కోసం కష్ట పడే నాయకులకు ,కార్యకర్తలకు కొదవ లేదని,వారి ఆశలు తీరేలా ఈ సారి అందరి సీనియర్ నాయకులను కలుపుకొని పోయి అందరి సహకారం తో విజయ దిశగా నడిపిస్తామని ఆయన తెలియజేశారు.



# విద్యాభివృద్ధికే అధిక నిధులు

మొదటి పేజీ తరువాయి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద విద్యార్థుల సంక్షేమానికి అధిక నిధులు ఖర్చు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఎనర్జీ, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఓబులవారిపల్లె మండలం, తల్లెంవారిపల్లె, గ్రామంలో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వైయస్సార్ రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయాన్ని ఎనర్జీ, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఏంపీ మిథున్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కురుమట్ట శ్రీనివాసులు, ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎనర్జీ, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఎప్పుడూ ఎన్నడూ ఎవరూ చేయని విధంగా విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేసి పేద విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రివర్యులకు విద్యార్థులు అంటే ఎంతో ఇష్టమని విద్యార్థులకు యూనిఫాం, టై, బెల్టు, బూట్లు, బ్యాగు, పుస్తకాలు, నాణ్యమైన పౌష్టికాహారం ఇస్తూ కన్న తల్లిదండ్రులు కూడా చూసుకోలేని విధంగా జగనన్న విద్యార్థులను ఎంతో ప్రేమతో చూసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి కృష్ణారావు,, విద్యాశాఖ ఆర్జేడి రాఘవరెడ్డి, ఆర్డీవో మోహన్ రావు, డీఈవో శివ ప్రకాష్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రానికే తలమానికంగా పులివెందుల అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి






పులివెందుల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తలమానికంగా పులివెందుల నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు రూపు దిద్దుకొని నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు నిర్వహించడం జరిగింది. సోమవారం ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా తన సొంత నియోజకవర్గం పులివెందుల పట్టణ మరియు నియోజకవర్గ పరిధిలో 861.84 కోట్లతో అభివృద్ధి చేసిన పనులకు ప్రారంభోత్సవాలు జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. వాటిలో భాగంగా 500 కోట్ల నాబార్డ్ నిధులతో అధునాతన వసతులతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైయస్సార్ గవర్నమెంట్ మెడికల్ కళాశాల గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ భవనాలకు ముఖ్యమంత్రి ముందుగా ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పులివెందులలో వ్యవసాయ రంగానికి అండదండలు అందించాలన్న సంకల్పంలో భాగంగా జిల్లాకే తలమానికంగా అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో ఐదు ఎకరాలలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ బనానా ప్యాక్ హౌస్ భవనాన్ని 38 కోట్లతో అత్యాధునిక ఆధునిక హంగులతో పౌర సేవలు అన్ని ఒకే చోట వెసులుబాటు అయ్యే విధంగా సచివాలయాల సముదాయాన్ని 70 లక్షల రాష్ట్ర ప్రభుత్వ విద్యులతో సర్వాంగ సుందరంగా ఆకర్షణీయంగా ఏర్పాటుచేసిన ల్యాండ్ స్కేప్ మధ్యలో వైయస్సార్ విగ్రహాన్ని, మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా 11 కోట్లతో అభివృద్ధి చేసిన అభివృద్ధి చేసిన, సెంట్రల్ బోలో వార్డ్ నిర్మాణ పనులకు, 20 కోట్లతో అధునాతన వసతులతో 4,595 చదరపు మీటర్లలో 90 షాపులతో నిర్మించిన వైయస్ జయమ్మ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ భవన సముదాయాన్ని 80 లక్షల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో జీవకల ఉట్టిపడేలా ఆకర్షణీయంగా, చుట్టూ పూల మొక్కలతో పులివెందుల పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా రూపుదిద్దుకున్న గాంధీ జంక్షన్ ను 66 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో 100 ఎకరాలలో అర్బన్ ఫారెస్ట్ బోటింగ్ మ్యూజికల్ లేజర్ ఎలివేటెడ్ స్టెప్స్ తదితర సౌకర్యాలతో పట్టణ ప్రజల వినోదమే లక్ష్యంగా ఆహ్లాదకరమైన అనుభూతి అందించే చర్యల్లో భాగంగా నిర్మించినటువంటి వైయస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ ను పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా స్థానికంగా ఉద్యోగ అవకాశాలు ఉత్పన్నం అయ్యేలా పరిశ్రమలకు చేయూతను అందిస్తూ 175 కోట్ల పెట్టుబడితో 16 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఆదిత్య బిర్లా యూనిట్ ను తదితరుల వాటికి ప్రారం భోత్సవాలు ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి నిర్వహించారు అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లా డుతూ నీ బిడ్డగా రాష్ట్ర ప్రజల ఆకాం క్షలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రిగా ఈరోజు నేను నిలిచి ఉన్నాను అంటే వాటికి వెన్నంటి నిలిచిన పులివెందుల ప్రజల అభిమానం మరియు భగవం తుని ఆశీస్సులే కారణమని, సొంత గడ్డపై మమకారం ఎప్పటికీ తీర్చు కోలేనిది అని నా జీవితాంతం పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతూనే ఉంటాను అని, రాబోవు రోజులలో ఈ రకమైనటువంటి రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో మళ్లీ ముఖ్యమంత్రిగా మీ ముందుకు వచ్చి అభివృద్ధిని సంక్షేమాన్ని మరింత చేరువ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఉపముఖ్య మంత్రి అంజాద్ భాష ఇన్చార్జి మంత్రి సురేష్, వైద్య ఆరోగ్య కమిషనర్ కృష్ణ బాబు, జిల్లా కలెక్టర్ విజయ రామరాజు, పాడ ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి పలువురు రాష్ట్ర మరియు జిల్లాస్థాయి అధికారులు స్థానిక నాయకులు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లయిస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్స్ కోడి రమణ పార్నపల్లి కిషోర్, పురుషోత్తం డేనియల్ కోఆప్షన్ చంద్రమౌళి, జి సి ఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి, ఇతర వైకాపా నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# అంతా మా ఇష్టం

-పేరుకు సచివాలయం సిబ్బంది మాత్రం లేకపాయ!

-మూతపడ్డ గ్రామ సచివాలయం -2

-ప్రజలకు తప్పని ఇబ్బందులు




సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం మండలం మాధవరం మేజర్ గ్రామ పంచాయతీ గ్రామ సచివాలయం-2 లో సిబ్బంది అంతా మన ఇష్టమంటే ఇష్టా రాజ్యంగా వ్యవహ రిస్తున్నారు. సిబ్బంది లేక సచివాలయం మూత పడడంతో సమస్యలపై వచ్చిన లబ్దిదారులు అవస్థలు పడు తున్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం కార్యాలయం చుట్టూ తిరగకుండా గ్రామ గ్రామాన సచివాలయ వ్యవస్థ తెచ్చి, గ్రామం లోని సమస్యలు పరిష్కారం కావాలని ప్రజలకు అందుబాటులో తెచ్చి రాష్ట్ర ప్రభుత్వం అందించే నవరత్నాలు అర్హులైన కుటుంబాలకు అందే విధంగా సచివాల వ్యవస్థ తెస్తే ,సోమవారం గ్రామ సచివాలయం -2 మూత పడడంతో ఈ కార్యాలయానికి ప్రభుత్వం సెలవు ఇచ్చిందా అని ప్రజలు చర్చించు కుంటున్నారు. ఉదయం మూతబడ్డ కార్యాలయం మధ్యాహ్నం 12 గంటలకు ఆరోగ్య కార్యకర్త ఉమాదేవి ఆ ప్రాంతానికి చేరుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఈ సంఘటనకు గ్రామ సచివాలయ డి డి ఓ లక్ష్మీ నర్సయ్యను వివరణ కోరగా నేను గ్రామ సచివాలయం-1 నందు పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్నానని, అక్కడ ఏమి జరిగిందో నాకు తెలియదని, సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా కొంతమంది ఫీల్డ్ వర్క్ కు వెళ్లారని, జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు పంచాయతీ కార్యదర్శి సుజాత వెళ్లిందని, ఎమ్మార్వో ఆఫీస్ సిద్ధవటంకు కొంతమంది సిబ్బంది వెళ్లారని, ఇకమీదట ఇలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చేతులు దులుపుకున్నారు. గ్రామ సచివాలయం మూతపడడంపై పలువురు విమర్శలు చేస్తున్నారు. మరి ఉన్నత అధికారులు దీనిపై ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# మంచి పరిపాలనకు జగనన్న ఆదర్శం

## సచివాలయ భవనం ప్రారంభం

### ముఖ్యఅతిథిగా హాజరైన రాఘవేంద్ర రెడ్డి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ప్రజలకు మంచి పరిపాలన అందించాలనే లక్ష్యంతో గ్రామ పంచాయతిసచివాలయ వ్యవస్థను జగనన్న తీసుకువచ్చారని ఉప ఎంపీపీ ఎస్ ఏ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం వెలవలి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఉప ఎంపీపీ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో జడ్పిటిసి జీ రెడ్డి అంజని కుమారి తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే శివ ప్రసాద్ రెడ్డి సోదరుడు తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి (ఆర్ఆర్ఆర్) పాల్గొన్నారు. అనంతరం సచివాలయం భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులురూ42.60 లక్షలతో ఈ సచివాలయ భవనం నిర్మించారు. ఈ సందర్భంగా ఉప ఎంపీపీ మాట్లా డుతూ వివిధ పనుల కోసం ప్రజలు మండలం జిల్లా స్థాయి కార్యాలయాలకు వెళ్లకుండా గ్రామంలోని సచివాలయం లోనే మెరుగైన సేవలు అందుతున్నా యన్నారు గడిచిన ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం ద్వారా మెరుగైన పాలన సంక్షేమ పథకాలను ప్రజలు అందుకున్నారని ఆయన గుర్తు చేశారు. అనంతరం స్థలదాత ముదిరెడ్డి సాంబశివారెడ్డి, ముఖ్య అతిథి రాఘ వేంద్రారెడ్డి లకు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరెడ్డి మండల వైసీపీ కన్వీనర్ గుద్దేటి రాజారాం రెడ్డి సచివాలయాల కన్వీనర్ వెలవలిశేఖర్ రెడ్డి పంచాయతీ పరిధిలోని గ్రామాల సర్పంచులు మహబూబ్ బాషా ఉమా మహేశ్వర్ రెడ్డి మాజీ వైస్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి మండల వైసీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకటరెడ్డి, సిద్ధి రమణారెడ్డి, జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసపురం లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : స్థానిక మండలం లోని గోపవరం పంచాయతీ శ్రీనివాసపురం పలు వీదులలో సోమవారం సాయంత్రం బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిన టిడిపి ఇంచార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మార్తల సుబ్బారెడ్డి, మార్తల ప్రతాపరెడ్డి, నాదెండ్ల షరీఫ్ , ఓబుల్ రెడ్డి, అంగడి శ్రీని వాసులు, కిట్టు గంగా సుధాకర్ యాదవ్ , ప్రొద్దుటూరు రూరల్ మండలం కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ దాని రెడ్డి విశ్వనాథరెడ్డి, 5 వార్డ్ బొమ్మిరెడ్డి ప్రసాద్, ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, మాజీ కూలూరు సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి,అమృత నగర్ ఫయాజ్, సుబ్బ రాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య ,38 ఇట్టే సునీల్ కుమార్, 41 వార్డ్ శూలం శివప్రసాద్, 37 పొట్టిపాటి గంగాధర్, నంగునూరు పల్లె గుర్రప్ప, వాసు దేవపురం జయరాం రెడ్డి,రామకృష్ణ,36 వార్డ్ కృష్ణారెడ్డి, చెన్నం రాజు పల్లె నాశ్యం వెంకటసుబ్బయ్య ,34 వార్డ్ రాఘవ, పెన్నా నగర్ మజీద్, బాల గంగాధర్, 33 వార్డ్ ఉస్మాన్,పూల వెంకటేష్,39 వార్డ్ చారి,6 వార్డ్ కమల్ భాష, చౌటపల్లి శివ నరసింహులు, నాగయ్య పల్లె పెంచల్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే అక్కెం గుండ్ల నుంచి ఆట్లూరు వరకు

# అన్యక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటారా!

-పి పి కుంట వద్ద గుడిసెలు వేసుకున్న పేదలకు అక్కడే ఇంటి పట్టాలు ఇవ్వాలి-సిపిఐ డిమాండ్

-పేదలపై బద్వేల్ ఆర్డీవో తీరు నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యాలయం ముట్టడి

-గోపవరం మండలంలోని పి పి కుంట వద్ద పేదల గుడిసెలను కూల్చివేస్తాం, కాల్చివేస్తామంటే ప్రాణత్యాగానికైనా వెనుకడం



బద్వేల్ మేజర్‌న్యూస్: గత ఒకటిన్నర నెల కాలం నుంచి గోపవరం మండలం పి పి కుంట వద్ద గుడిసెలు వేసుకున్న పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్న బద్వేల్ ఆర్డీవో తీరు నిరసిస్తూ అదేవిధంగా అదేవిధంగా రెవిన్యూ అధికారులకు చిత్తశుద్ధి నిజాయితీ ఉంటే కాశీనాయన మండలం అక్కెం గుండ్ల నుంచి ఆట్లూరు మండలం వరకు అన్యక్రాంతం కబ్జా అయిన ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు పరిరక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సోమవారం బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నాకు భూ పోరాట కమిటీ కన్వీనర్ పివి రమణ అధ్యక్షత వహించగ ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ..... గోపవరం బద్వేలు మండలాలలో నిరుపేదలు ఇంటి జాగా కోసం అనేకసార్లు అధికారుల చుట్టూ తిరిగి వేసారి ఆరు నెలల క్రితం వారి దరఖాస్తులన్నీ ప్రస్తుత ఆర్డిఓ గారికి అందజేసినప్పటికీ స్పందించకపోవడంతో ఫిబ్రవరి 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక బి కే ఎం యు ఆధ్వర్యంలో పేదలందరూ సర్వే నెంబరు 15 67 నందు పూరి గుడిసెలు వేసుకొని కరెంటు మంచినీళ్లు లేకపోయినా అక్కడే రాత్రింబవళ్లు నివాసం ఉంటున్నారని అలాంటి పేదలను కనుకరించాల్సిన బద్వేల్ ఆర్డీవో మీ గుడిసెలను తొలగించడం మాకు అర్థపుటేనని జెసిబి లు తీసుకొచ్చి కూలగొడతామని కుప్పవేసి కాల్చుతామని చెప్పడం సరికాదని ఇప్పటికే సిపిఐ నాయకుల పైన అక్రమ కేసులు బనాయించి బైండోవర్ పేరుతో నానా విధాలుగా హింసిస్తున్నారని పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయంగా ఆర్డిఓ గారి వ్యవహరించడం సరికాదని బద్వేల్ నియోజకవర్గంలో మరియు ముఖ్యంగా పట్టణంలో ప్రభుత్వ భూములు, కొండలు వంకలు వాగులు కల్వర్టులు ఆర్టీసీ షెల్టర్ సైతం ఆక్రమించుకుంటే వారి దగ్గర నుంచి భారీ ఎత్తున ముడుపులు తీసుకున్న రెవిన్యూ యంత్రాంగం గోపవరం తాసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఒక్క స్థలాన్ని కూడా స్వాధీనం చేసుకోలేదని ఎందుకంటే వారు అధికార పార్టీ అండదండలు ఉండటమే కారణమని అదేవిధంగా ఒక పేద రైతు సంవత్సరాల తరబడి చేసుకుంటున్న భూమిని సర్వేనెంబర్ 15 81 నందు జగనన్న కాలనీకి సిమెంటు దిమ్మెలు వేస్తామని నమ్మబలికి అదే స్థలానికి ఎన్వోసీ ఇచ్చిన ఘనత రెవెన్యూ అధికారులకే దక్కుతుందని ప్రస్తుతం బద్వేల్ ఆర్డీవో గతంలో మాదిరిగా లేరని కొంతమంది ఆయన చుట్టూ కోటరు ఏర్పాటు చేసుకొని లక్షలాది రూపాయలు భూముల విలువలను బట్టి వసూలు చేసుకుంటున్నారని విమర్శలు ఉన్నాయని ఒక ఐఏఎస్ క్యాడర్ కలిగిన వ్యక్తి అధికార పార్టీ అన్యాయాలకు కక్కుర్తి డబ్బులకు లొంగిపోవద్దని ప్రజల పక్షాన నిలబడి ఇప్పటికే వేసుకున్న పేదల కాలనీలను క్రమబద్ధీకరణ చేసి అదేవిధంగా కొత్తగా వేసుకున్న గుడిసె వాసులకు కూడా అక్కడే ఉన్న జగనన్న లేవ్ అవుట్ లో పట్టాలు మంజూరు చేయాలని కాదు కూడదు అని బలవంతంగా పేదల గుడిసెలు కూల్చివేస్తే రెవిన్యూ అధికారుల అవినీతి అక్రమాలు తోపాటు కొన్ని అంతర్గత విషయాలను కూడా బయట పెట్టవలసి వస్తుందని దయచేసి పేదల జోలికి రాకూడదని ఒకవేళ పేదల గుడిసెల జోలికొచ్చి వాటిని తొలగించాలని అనుకుంటే ముందుగా భూకబ్జాదారులు అధికార దర్పంతో అహంకారంతో కొట్టివేసిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి ఆ తర్వాత పేదల కాలనీకి వస్తే స్వచ్ఛందంగా తొలగించడానికి సిద్ధంగా ఉంటామని ఆయన తెలిపారు విజ్ఞుడైన ఆర్డీవో గారు పేదల పక్షపాతిగా నిలబడాలని పేదల అండదండగా ఉంటే మంచిదని లేకుంటే ఈ ఉద్యమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయము రాష్ట్ర కేంద్రానికి తీసుకెళ్తామని సీఎం సొంత జిల్లాలో ఇటువంటి పరిణామాలను ఉషి కొల్పడంఅధికారులకు తగదని ఏదైనా పోలీస్ ఫోర్స్ పెట్టి తొలగించాలని చూస్తే అక్కడ ఉండే జనం దేనికైనా సిద్ధపడతారని లా అండ్ డాక్టర్ సమస్య ఆర్డిఓ గారి సృష్టించిన వారవుతారని తక్షణం పేదల వైపు నుంచి ఆలోచించి అర్హులైన వారికి పట్టాలి ఇచ్చినంతవరకు భూ పోరాటం జోలికి రావద్దని ఆయన హితవు పలికారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ జిల్లా సమితి సభ్యులు ప డిగే వెంకటరమణ, భూ పోరాటకు కన్వీనర్ బాలు, దళిత హక్కుల పోరాట సమితి డిహె ఎం జిల్లా అధ్యక్షులు ఇమ్మానియేల్ సిపిఐ గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా,మహిళా సంఘం నాయకురాలు విజయమ్మ, యువజన సంఘం నాయకులు బండి అనిల్, భూ పోరాట కమిటీ నాయకులు వెంకటయ్య, కిరణ్, లక్ష్మమ్మ, హరి ,ఓబులమ్మ, సుప్రజ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

## కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు

### ప్రకృతి వ్యవసాయం పై రైతులకు శిక్షణ కార్యక్రమం



చెన్నూరు, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చునని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేతలు అన్నారు. మండలంలోని చెన్నూరు రైతుభరోసా కేంద్రంలో రైతులకు కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందిం చాలనే కార్యక్రమాల్లో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో మొదటిరోజున చెన్నూరు మండల పరిధిలోని చెన్నూరు రైతు భరోసా కేంద్రంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ వి.శిల్పకళ మాట్లాడుతూ ప్రస్తుత పంట దిగుబడి,ఆరోగ్య విషయాల దృష్ట్యా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపడంతో పాటు ప్రకృతి వ్యవసాయంలో చిన్నపాటి మెలుకువలు పాటించడం వలన రెండు మూడు సంవత్సరాల లోపు అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు.

అనంతరం సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కే.సాయి మహేశ్వరి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పాటించవలసిన సూత్రాలు పోషక యాజమాన్యంలో పచ్చి రొట్టెపైర్లు మల్చింగ్,సేంద్రియ ఎరువులు,జీవన ఎరువులు ,ద్రవ సేంద్రియ ఎరువులు,కలుపు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు .అనంతరం కడప అడిషనల్ డీపీఎం (ఏపీసీఎన్ఎఫ్) వసంత కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం కొత్త రకమైన వ్యవసాయం కాదని అనాదిగా మన పూర్వీకులు పాటిస్తున్న వ్యవసాయమేనని కాబట్టి రైతులు తమకున్న వ్యవసాయ పొలంలో కొద్దిపాటి పొలంలో ప్రకృతి వ్యవసాయాన్ని పాటించడం వల్ల ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తినడం,ఇతరులకు అంద జేయడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడ కలుగుతామని తెలియజేశారు.

అనంతరం మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ గత జనవరి, ఫిబ్రవరి మాసాలను వరి పంటలో రైతులు పురుగు,తెగుళ్ల నివారణ యాజ మాన్యంలో రసాయనాలు విరివిగా వాడడం వల్ల వాతావరణ కాలుష్యం, రసాయన వాడకం ఎక్కువ పెరిగిపోతుందని కావున రైతులు చిన్నపాటి మెలుకువలు అనగా సుడోమోనాస్ ట్రైకోడెర్మా వంటి శిలీంద్ర నాసీనులు,వేప నూనె ఇతర కషాయాలు వాడడం వలన కొద్దిపాటి వ్యయంతోనే పురుగు తెగుళ్ల బారి నుండి పంటను సంరక్షించుకుని అధిక నికరాదాయాన్ని పొందవచ్చని తెలియజేశారు. రైతులు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి శాస్త్రవేత్తల సలహాలు సూచనలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ యరసాని మోహన్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,ఇందిరెడ్డి శివారెడ్డి, కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, ఎపియం గంగాధర్,చెన్నూరు ఏపీసీఎన్ఎఫ్ మండల ఇంచార్జి వెంకటయ్య,చెన్నూరు ఆర్బికె సిబ్బంది మండలంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో విడత వైయస్సార్ చేయూత విడుదల

### ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు





మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు నంద్యాల రోడ్ లోని ఫంక్షన్ హాల్ నందు నాలుగో విడత మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే రఘురామి రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఆధ్వర్యంలో వైయస్సార్ చేయూత విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి మాట్లాడుతూ మహిళలు లక్షాధికారులు కావాలంటే మళ్లీ జగనే రావాలని, అక్క చెల్లెమ్మల భవితవ్యం మళ్లీ మారుతుందని 45 నుండి 60 సంవత్సరాల ఉన్న అర్హులైన ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అక్కాచెల్లెళ్లకు ఈ పథకం వర్తిస్తుందని ప్రతి సంవత్సరం 18,750 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలకు గాను 75 వేల రూపాయలు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించారని నాలుగు సంవత్సరాలుగాను26.98 లక్షల లబ్ధిదారులకు 19,189.59 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని చెప్పిన మాట ప్రకారం మహిళలకు చేయూతల అందించిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని మైదుకూరు నియోజకవర్గంలో 30 వేల 130 మందికి 130 కోట్ల రూపాయలు ప్రభుత్వం అందించిందని అనేక పథకాల ద్వారా ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎప్పుడు విఫలం కాలేదని ప్రతి పథకం అన్ని రంగాలలో ఉపయోగపడుతూనే వచ్చిందని తెలపడం జరిగింది. ఎమ్మెల్యే రఘురాం రెడ్డిని సన్మానించి మహిళలు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చేయూత మహిళలు అభినందిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమం అనంతరం మహిళలకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, వీరనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## జాతీయ రహదారి భద్రతా మనందరి బాధ్యత




మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరులోని వనిపెంట రోడ్లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలోఎన్ఎస్ఎస్ నేషనల్ సర్వీస్ స్కీం స్పెషల్ క్యాంప్ గొల్లపల్లి, వెంకటాపురం, యాపరాల పల్లె గ్రామంలో మూడవరోజు జాతీయ రహదారి బాధ్యత మనందరి బాధ్యత అంటూ పల్లె పల్లెలో అవగాహన పెంచుతూ కరపత్రాలు పంచుతూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ ట్రాఫిక్ గుర్తులు తప్పక పాటించవలసినవి, నియంత్రించే సూచనలు కలిగిన అవగాహనపై కరపత్రాలు పంపిణీచేశామని అతివేగం అత్యంత ప్రమాదకరమని సెల్‌ఫోన్‌తో మాట్లాడుతూ వాహనం నడుపుట అత్యంత ప్రమాదకరమన్నారు. 18 సంవత్సరాలు వయసు నిండి లైసెన్స్ అర్హత కలిగిన వారికి మాత్రమే తమ పిల్లలకు బైకులు ఇవ్వాలని లేదంటే తెలిసి తెలియని వయసులో పిల్లలకు వాహనాలు అప్పచెప్పితే దానివల్ల ప్రమాదంలో జరిగి మన తప్పిదాల వల్ల ఇతరులు కూడా ప్రమాదానికి గురై కుటుంబం చిన్నభిన్నమవుతుందన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకే ప్రమాదం వాటిల్లుతుందని పల్లె ప్రాంతాల్లో కరపత్రాలు పంచుతూ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.

## ఎస్ఆర్ఐటి కళాశాల విద్యార్థుల ప్రతిభ



ప్రొద్దుటూరు అర్బన్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో ఎస్ఆర్ఐటి కళాశాల ఆటోనొమస్ జెఎన్‌టియుఎ అనంతపురం ఎంబీఏ ప్రథమ సంవత్సరము మొదటి సెమిస్టరకు ఫిబ్రవరి 2024లో నిర్వహించిన పరీక్ష ఫలితాలలో ఎంబీఏ నందు జి . సంధ్య 91.75 యన్.ఎస్ కౌసర్ 88.88 శాతం, ఎస్.ఎ మహబూబ్‌బీ 86 శాతం బి. భాగ్యశ్రీ 85శాతం, ఎస్ గైబున్నసా బేగం 84శాతం జి .మహిత 84శాతం, ఎస్. సుమయ్య 84శాతం మార్కులు సాధించి, కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగు స్థానాలను దక్కించుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వెంకటేశ్వర రెడ్డి, ఎంబీఏ హెచ్ ఒ డి షాబానాబి అధ్యాపకులు, అభినందించారు. 96.5 శాతం విద్యార్థులు ఉత్తర్ణులైనారని తెలిపారు.

## అధిష్టానం ఆదేశిస్తే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధం



రాజంపేట మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో అధిష్టానం ఆదేశిస్తే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అంకిపల్లి చంగయ్య తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సోమవారం రాజంపేటలోని చంగయ్య నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంతి పోలీస్ అధికారిగా ప్రజలకు సేవ చేయాలని కాంగ్రెస్ అధ్యక్షులు వైయస్ షర్మిలమ్మను కలిసి విన్నవిచ్చునన్నారు గతంలో ప్రముఖ రాజకీయనాయకులైన వైయస్సార్, తులసిరెడ్డి, విరారెడ్డి తదితరుల దగ్గర గన్‌మెన్‌గా పనిచేసిన అనుభవం ఉనందున్న రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం అవకాశం కల్పిస్తే అత్యధిక మెజార్టీతో గెలిచి రాజంపేటలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తానన్నారు. రాజంపేట నియోజకవర్గంలో బంధువర్గం, స్నేహితులు, శ్రేయోభిలాషుల మద్దతు మెండుగా ఉందన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ : ఇటీవల కాలంలో ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అవ్వారు.పుల్లయ్య గుండెపోటుతో మరణించడంతో ఆయన కుటుంబానికి భరోసాగా రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు విద్యా సంస్థల అధినేత చమర్తి. జగన్మోహన్ రాజు పుల్లయ్య కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు బుడిచెర్ల. శ్రీనివాసులు ఈ మొత్తాన్ని ఆ కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన ఆ కుటుంబీకులతో మాట్లాడుతూ మృతి చెందిన అవ్వారు. పుల్లయ్య టిడిపి కార్యకర్తగా పార్టీకి ఎంతో సేవ చేశాడని తమ పార్టీ ఆ కుటుంబానికి ఎప్పటికీ తోడుగా నిలుస్తుందని కష్టసుఖాల్లో అండగా ఉంటుందన్నారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చిన ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మామిళ్ళ .వెంకట దాసు, చేపూరి. బాలకృష్ణయ్య, మేడా శేఖర్, షేక్ .హుస్సేన్ పీరా ,హరినాథ్ రెడ్డి, మోదుగుల. నరసింహులు, పత్తి .శ్రీనివాసులు, సంజీవయ్య, బుడిచెర్ల. మల్లికార్జున, రామయ్య తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: మండలంలోని పలురకాల వ్యాధులతో ప్రైవేట్ ఆస్పత్రులలో అప్పులు చేసి చూపించుకొని ఆ అప్పులు తీర్చుకోవటానికి సీఎం సహాయ నిధికి కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి, మంజూరు చేసిన ముఖ్యమంత్రి 12లక్షల 30వేల రూపాయల చెక్కులను సోమవారం యర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య వైస్సార్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.

## బలిజ సేన జిల్లా అధ్యక్షులుగా కె.ఎస్ నరసింహ



రాజంపేట మేజర్‌న్యూస్: బలిజ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆదివారం రాజంపేట పట్టణం భువనగిరి పల్లెకు చెం దిన కె ఎస్ నరసింహ (టైల్స్ నరసింహ)ను బలిజ సేన అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నర సింహ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా నియ మించిన ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మస్తాన్ రాయల్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. బలిజ సామాజిక అభ్యున్నతి కోసం అన్ని విధల కృషి చేస్తానని, బలిజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పోరాడుతా నని తెలియజేశారు.

## పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖధికారి



చెన్నూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నూరు బాలికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.అనురాధ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు,జగనన్న విద్యా కానుక,మధ్యాహ్నం భోజనం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అలాగే టోఫెల్ బోధన గురించి నాలుగో తరగతి విద్యార్థులను ప్రశ్నలు అడిగి పరిశీలించారు.ఎల్ఈపీ కార్యక్రమం టీఎఆర్ఎల్ వాటి రిజిస్టర్లు పరిశీలించారు.తదుపరి విద్యార్థినులతో మమేకమై ప్రశ్న జవాబు పద్ధతిలో వారి నుండి సమాధానాలు రాబట్టారు.అంతేకాకుండా అభ్యసనాభివృద్ధికి సంబంధించిన రికార్డులు,పిల్లల నోటుబుక్కులు పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు.లెర్న్ ఏ వర్డ్ కార్యక్రమంలో పాఠశాలలో ఎలా అమలు అవుతున్నదో స్వయంగా తెలుసుకున్నారు.తదుపరి సోషల్ వెల్ఫేర్ ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేసి పిల్లల ప్రగతి పై సంతృప్తిని వెలిబుచ్చారు.డి.ఈ.ఓ. వెంట ఎంఈఓలు డి.గంగిరెడ్డి,ఎన్.సునీత,సీఆర్పీ గురయ్య తదితరులు ఉన్నారు.

# చిట్టీల సొమ్ము స్వాహా అవాస్తవం

## స్వాహా చేసింది సుధాకర్ రెడ్డే - సుధాకర్ రెడ్డితో నాకు ప్రాణహాని వుంది- డిఎస్పీకి ఫిర్యాదు చేసిన కృష్ణా రెడ్డి

మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ : సంఘంలో పెద్దమనిషిగా చెలమాణి అవుతున్న సుధాకర్ రెడ్డి చీటీల కలెక్షన్లు తనతో కలిసి చేయించి ఇప్పుడు ఆ డబ్బులు స్వాహా చేశాడని కృష్ణారెడ్డి ఆరోపించారు. చీటీల నిర్వాహకులు మదనపల్లి అమ్మినేని వీధిలోని సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి ల ఇంటిముందు ఆదివారం గొడవ చేసిన విషయం పాటుకులకు విధితమే. స్పందించిన క్రిష్ణారెడ్డి మీడియాకు ప్రకటన విడుదల చేశారు. యంత్రం తనకు తన పార్ట్నర్ సుధాకర్ రెడ్డితో ప్రాణహాని ఉందని డి.ఎస్.పి ప్రసాద్ రెడ్డికి ఫిర్యాదు చేశాడు. గత 22 సంవత్సరాలుగా సుధాకర్ రెడ్డి నిర్వహించే చీటిల కలెక్షన్ చేసే క్రిష్ణారెడ్డి తాను ప్రజల సొమ్ము తినలేదని, మొత్తం సుధాకర్ రెడ్డి స్వాహా చేసి తనపై వేస్తున్నాడని చెప్పారు. తానకు మొదట ప్రతి నెల రెండు వేల జీతం ఇచ్చి చీటీ గ్రూపులు పెంచితే ఎక్కువ జీతం ఇస్తానని చెప్పడంతో చీటీలకు ఎక్కువ మందిని జాయిన్ చేసి, గ్రూపులు పెంచి, కలెక్షన్



మొత్తం సుధాకర్ రెడ్డి కి ఇచ్చానని చెప్పారు. ప్రతి రోజు కలెక్షన్ సుధాకర్ రెడ్డి తీసుకుని నాకు జీతం మాత్రమే ఇచ్చాడు. సుదాకర్ రెడ్డి ప్రజల దగ్గర తీసుకున్న డబ్బు ఆలస్యంగా ఇచ్చాడని, తాను చాలా మందికి సర్ది చెప్పానని అదే అదనుగా సుధాకర్ రెడ్డి చేస్తున్న మోసం తెలుసుకో లేక పోయి ఇరుక్కున్నాని చెప్పాడు. మొత్తం డబ్బులు సుధాకర్ రెడ్డి తినేసి నాపై నింద వేస్తున్నాడని, నేను ఎవరి సొమ్ము తినలేదని అంతా సుధాకర్ రెడ్డి దగ్గర వుందని చెప్పాడు. చీటిలు వేసిన వారు మా ఇంటికి వస్తున్నారు, నాపేరు చెప్పవద్దు, కట్టన వాళ్ళకు కొంచెం ఇద్దాం అని చెబుతున్నారని క్రిష్ణారెడ్డి మీడియా కు విడియో విడుదల చేశారు. సుధాకర్ రెడ్డి నుండి ప్రాణ హాని వుందని, తనకు ఎదైన జరిగితే సుధాకర్ రెడ్డి దే భాధ్యత అన్నారు. సుధాకర్ రెడ్డి ని నమ్మి నేను కలెక్షన్ చేసిన వారు చాలా మంది వున్నారని వారందరికి కోట్లల్లో ఇవ్వాలని, ఇది అంతా సుధాకర్ రెడ్డి కట్టాలని, తానకు ఏ సమయంలో అయిన ఏమైనా జరగవచ్చు అన్నాడు.

# విద్యతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

## - పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి - మైనారిటీలకు పెద్ద పీట వేసిన ప్రభుత్వం

## - ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, రవికుమార్ రెడ్డి





వేంపల్లె మేజర్ న్యూస్: విద్యతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో సుమారు రూ. 14 కోట్ల వ్యయంతో నిర్మితమైన పలు అభివృద్ధి కార్యక్రమాలను శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల-రాయచోటి బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మించిన రూ. 7. 76 కోట్లతో ఉర్దూ జూనియర్ కళాశాల, రూ. 1.77 కోట్లతో గవీ మల్లేశ్వర స్వామి కమ్యూనిటీ హాలు, రూ. 3.29 కోట్లతో రోడ్డు భవన శాఖ, విశ్రాంతి భవనం, రూ. 1.20 కోటితో రైతు బజార్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమానికి కృషి చేసిందన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు రూ.500 కోట్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల తర్వాత వేంపల్లె మండలానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అందుకు ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి చొరవ ఎంతో ఉందన్నారు. అంతేకాకుండా మైనారిటీల అభివృద్ధి కోసం వైఎస్ఆర్సీపి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. మైనారిటీ పిల్లలు ఉన్నత చదువులు అభ్యసించేందుకు ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా వారి భవిష్యత్తుకు భరోసా ఇచ్చినట్లు తెలిపారు. మైనారిటీ పిల్లలు ఉన్నత చదువులు చదివి.. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అడుగులు వేసి ప్రభుత్వ ఉర్దూ కళాశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ ఛైర్మన్ గౌస్ లాజం, డైరెక్టర్ మునీర్, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్, ఏపిఎండిసి డైరెక్టర్ సల్మా, మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సాదక్ వలి, యూత్ కన్వీనర్ కె.రవిశంకర్ గౌడ్, షాదిఖాన కమిటీ చైర్మన్ బిఎస్ షేక్షావలి, వృషభాచలేశ్వర స్వామి ఛైర్మన్ కె.వెంకటేష్, మాజీ గండి ఛైర్మన్ పి.రాఘవయ్య, ఆర్అండ్ బి ఇఇ సిద్దారెడ్డి, డీఇ చంద్రశేఖర్ రెడ్డి, ఏఇ రమణ, ఏపిఈడబ్ల్యూఐడిసి ఏఇ సుబ్రమణ్యం, మార్కెట్ యార్డు ఏడి అజీజ్ వలి, ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు : జె.సి.

రాయచోటి, మేజర్‌న్యూస్ : జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో అందిన ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జె.సి. ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారద ర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తిచెందేలా అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.



# జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



పుల్లంపేట, మేజర్‌న్యూస్: పుల్లంపేట మండలంలోని ఆదర్శ పాఠశాలను సోమవారం అన్నమయ్య జిల్లా జిల్లా విద్యా శాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. 8, 9వ తరగతి విద్యార్థులు వ్రాస్తున్న సీబీఎస్సీ పరీక్షలను పరిశీలించారు.అలాగే అనుబంధంగా ఉన్నటువంటి బాలికల వసతి గృహాన్ని కూడా తనిఖీ చేశారు. స్టడీ అవర్‌లో ఉన్నటువంటి ఇంటర్ విద్యార్థుల తో ముచ్చటించారు. హాస్టల్ లోనే బాలికల కోసం తయారుచేసిన ఆహారాన్ని పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీలా శ్రీహరితో పాటు హాస్టల్ సుమతి, మండల విద్యాశాఖ అధికారి-2 నాగతిరుమల రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు సీఎం జగన్‌మోహన్ రెడ్డి

## 9వ వార్డు కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్ కితాబు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని 9వ వార్డు కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్ కితాబునిచ్చారు.సోమవారం 9వ వార్డు పరిధిలోని లబ్ధిదారులకు జగనన్న ఇంటి పట్టాలు,టిడ్కో ఇంటి పట్టాలు, వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా పాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పకుండా,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని కొనియాడారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ సీఎం మానస పుత్రిక అన్నారు.సచివాలయాల ద్వారా ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు చేరడమే కాకుండా,వారి సమస్యలు సత్వర పరిష్కారమవుతున్నాయన్నారు.జగన్మోహన్ రెడ్డి పాలనను చూసి ఓర్వ లేక, ఒంటరిగా ఎదుర్కొనే ధైర్యం లేకనే ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు జనసేన,బిజెపిలతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు.ఎన్ని పార్టీలు ఏకమైన మరోసారి ఏపీలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,వైసీపీ ప్రభంజనాన్ని అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ రాజేష్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వైసీపీ వీడి టీడీపీలోకి చేరికలు



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలం మద్దినాయుని వారిపల్లి పంచాయతీ, బోయ పాపన్న గారిపల్లికి చెందిన వైసిపి నాయక ులు 20 కుటుంబాల వారు తంబళ్లపల్లి నియోజకవర్గం టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పసుపు కండువా కప్పి ఆహ్వానిం చారు. పార్టీ లో నూతనంగా చేరిన వారు మాట్లాడుతూ తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ఆర్సీపీలో కొనసాగామాని కానీ నేడు జయచంద్రా రెడ్డి రూపంలో తమకు ధైర్యం దొరికిందని తప్పకుండా టీడీపీ విజయం కొరకు పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పోతుల సాయిన ాథ్, మండల కన్వీనర్ సిద్దా,, గ్రామధ్యక్షులు చెన్నకేశవ, మస్తాన్ రెడ్డీ, పూజ రిశంకర, పార్లమెంట్ బిసి సెల్ సురేంద్ర యాదవ్, తెలుగుయువత అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి,మైనారిటి నాయకులు అయూబ్, సురేష్,త్యాగరాజు , రాజంపేట పార్లమెంటరి కార్యనిర్వాహక కార్యదర్శి గంగాదేవి,రాజంపేట పార్లమెంటరి కార్యదర్శి మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, రవికుమార్, కేశవ్, మాజీ ఎంపీటీసీ రవిచంద్ర, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కేవి.రమణ, గ్రామ కమిటీ శ్రీనివాసులు, రమణారెడ్డి,మౌలా, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి రాయచోటి రుపు రేఖలు మారుస్తా



రాయచోటి, మేజర్ న్యూస్: ఒక్క అవకాశం ఇస్తే రాయచోటి రూపురేఖలు మారుస్తాను అని టిడిపి అభ్యర్థి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమ వారం రాయచోటి మున్సి పాలిటీ పరిధిలోని 28,29,30 వార్డులలో ప్రచారానికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిదర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వార్డు నాయకులు ఆయనకు పూలదండలు బాలసంచాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గడపగడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని రాజంపేట పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తారని. అలాగే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో ఏసీ తో కూడిన మెటర్నిటీ హాస్పిటల్ నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. మీరందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తేరాబోయే రెండు నెలలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని మీ సమస్యలు పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదరబాషా,మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, ఖాదర్ హుస్సేన్,జాఫర్ వలీ, అబ్దుల్ రహీం, ఎజాస్, సయ్యద్ ఆబిద్ హుస్సేన్, ఇర్షాద్,జీలన్, మహమ్మద్ అలీ, జావీద్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, పటాన్ ముజీద్ ఖాన్, మొయినుద్దీన్, అతావుల్ల, సంషీర్ తదితరులు పాల్గొన్నారు....

## టిడిపి అభ్యర్థి విజయానికి కృషి చేయండి



గాలివీడు, మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో రాయచోటి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజయానికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని వారి తమ్ముడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశాడు. ఆయన సోమవారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తల దనని తెలిపారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. కార్యకర్త లందరూ సమన్వయంగా వ్యవహరించి పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సమక్షంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వైసీపీ నాయకులు టిడిపిలోకి చేరారు

## చిట్వేలి లో తీవ్ర విద్యుత్ అంతరాయము ప్రజలకు తాగునీటి ఇక్కట్లు

చిట్వేలి మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం చిట్వేల్ టౌను తోపుల వీధి మధ్యాహ్నం మూడు గంటల నుంచి విద్యుత్ అంత రాయం కలగడం వల్ల ఆ వీధిలోని ప్రజలు ఇబ్బందులు వర్ణతితంగా ఉన్నాయి అసలే వేసవికాలం చిన్నపిల్లలు ముసలివారు ఎండలకు తట్టుకోలేక చెట్ల కిందికి రావడం జరుగుతున్నది అక్కడ ప్రజలకు త్రాగునీటికి చాలా ఇబ్బంది పడ్డారు సంబంధిత లైన్మెన్ నిర్లక్ష్యమే ఎందుకు కారణమని ప్రజల తీవ్ర ఆందోళన ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు ఎంతో టెక్నాలజీ అభివృద్ధి సాధించిన ఈ రోజులలో గ్రామస్థాయిలో కూడా కాకుండా చిట్వేల్ టౌన్ సంబంధిత ఏరియాలలో ఎలా ఉండడం సంబంధిత అధికారి నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనబడుతుందని మానవ హక్కుల సంఘం సభ్యులు అంబారపు రాము మోచర్ల జనార్ధన్ సమస్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థులు పరీక్షలు సీజన్లో ఇలా జరగడం తీవ్ర నిర్లక్ష్యం వై ఉండడం దారుణమన్నారు ఇంతకు మునుపు కూడా నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించారని వారు తెలియజేశారు సంబం ధిత అధికారులను వివరణ కోరగా విద్యుత్ ఏఐ నేను కడపలో ఉన్నాను నాకు ఎటువంటి సమాచారం లేదు అని చెప్పడం జరిగింది లైన్మెన్ ఫోన్ చేయగా అతనికి ఎన్ని మాటలు చేసినా ఫోన్ ఎత్తు పోగా సాయంత్రం 6 గంటలకు వచ్చి లైన్ చెక్ చేయడం చెక్ చేసుకుంటున్నా ఎక్కడ పోయిందో గుర్తించలేకపోతున్నాడు

# ఎన్నికల బాండ్ల పై సుప్రీం కోర్టు ఆదేశాలు ఎస్.బి.ఐ. ఎన్నికల ముందే అమలు చేయాలి

### ఎస్.బి.ఐ. కుంటి సాకుల వెనక బిజెపి ఒత్తిడి ఉంది

### బద్వేల్ ఎస్.బి.ఐ. బ్రాంచ్ ముందు సిపిఎం నిరసన

### సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శీను




బద్వేల్ మేజర్న్యూస్:- సోమవారం ఉదయం 11 గంటలకు బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డు నందు గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ.) బ్రాంచ్ కార్యాలయం ఎదుట, ఎన్నికల బాండ్ల లావాదేవీలపై మార్చి 13వ తేదీ లోపు సుప్రీంకోర్టుకు ఎస్.బి.ఐ. అన్ని బ్రాంచ్ లు తెలియ జేయాలని, పార్లమెంటు ఎన్నికల బాండ్ల చట్టం చెల్లదని ఈ చట్టం పౌరుల ప్రాథమిక హక్కులను హరించే విధంగా ఉందని, భారతదేశ రాజ్యాంగం పార్లమెంట్ ప్రాబల్యం కలిగినది కాదని, ప్రజాహిత ప్రజాస్వామ్య ప్రాబల్యం కలిగినదని వ్యాఖ్యానిస్తూ ఇచ్చిన తీర్పు ఆదేశాలకు బిజెపి ఒత్తిడితో పార్లమెంటు ఎన్నికల తర్వాత ఎస్.బి.ఐ. ఎన్నికల బాండ్ల వివరాలు లావాదేవీలు పేర్లు ఇస్తామనడం అహేతుకమైన విషయమని సిపిఎం అఖిలభారత కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియ జేసింది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్డు నందుగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ.) బ్రాంచ్ ఎదుట సిపిఎం నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం బద్వేలు పట్టణ కార్యదర్శి కె.శీను మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎన్నికల ఎలక్ట్రోరల్ బాండ్స్ చట్టాన్ని కొట్టివేస్తూ 21 రోజు లోపల 2019 నుండి 2024 వరకు ఎన్నికల బాండ్ల వివరాలు, లావాదేవీలు ఇచ్చినవారు పుచ్చుకున్న వారి వివరాలు,సుప్రీంకోర్టుకు 2024 మార్చి 13వతేదీ లోపు తెలియజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ, బిజెపి ఒత్తిడితో ఎస్.బి.ఐ. నేటి నుండి మళ్లీ 116 రోజులు గడువు కావాలని సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేయటం చూస్తుంటే, 2024 ఏప్రిల్ ఎన్నికలు ముందు వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా లేనట్లుగాను,ఎన్నికల బాండ్ల వాస్తవాలు,నిజాలు దేశ ప్రజలకు తెలియజేయకుండా ఆపటానికి బిజెపి కేంద్ర ప్రభుత్వంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ) రాజ్యాంగ సంస్థను ప్రభావితం చేస్తున్నట్లు గానూ తేటతెల్లమవు తోందని వారు ఆరోపించారు. ఎస్.బి.ఐ. సుప్రీంకోర్టు ఇచ్చిన ప్రాథమిక సమాచారంలో 6వేల565 కోట్ల విలువచేసే వాళ్లు బిజెపి ఎన్నికల విరాళాలు బాండ్లు ఇచ్చారని, 22వేల 217 బాండ్లు అన్ని రాజకీయ పార్టీలకు వచ్చినట్లుగా చెప్పారని దీని వివరాలు చెప్పటానికి నాలుగు నెలల కాలం అవసరం లేదని ఎవరికైనా అర్థమవుతుందన్నారు. నాలుగు నెలల కిందట బిజెపి కి ఎప్పుడు ఎన్నికల విరాళాలు ఇవ్వని 23 కార్పొరేట్ సంస్థలు 9.05 కోట్లు విరాళాలు ఇచ్చాయని చెప్పారని వారి పేర్లు వెల్లడించడానికి సమయం కోరడం హాస్యాస్పందంగా ఉందన్నారు. దేశ ఎన్నికల్లో అత్యంత అవినీతి కరమైన బిజెపి ప్రభుత్వం అని ప్రజల ముందు నిరూపణ అవుతుందని బిజెపి కి భయం పుట్టుకునిందని వారు ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ముడియం చిన్ని ఎస్.కె. మస్తాన్ షరీఫ్ గంగనపల్లి నాగార్జున, ఆంజనేయులు బాలగురయ్యా ఇమ్మానుయేలు,సురేంద్ర నరసింహా, యువరాజ్ మోక్షమ్మ, మస్తాన్ బి బాలమ్మ సుబ్బలక్ష్మి సుబ్బరాయుడు తది తరులు పాల్గొన్నారు.

## ఉట్టి నాగశయనం ఆధ్వర్యంలో లో ఎమ్మెల్యే రాచమల్లు ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్న్యూస్ : ఉట్టి నాగశయనం ఆధ్వర్యంలో లో ఎమ్మెల్యే రాచమల్లు ఎన్నికల ప్రచారం లో రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో 175 సీట్లకు గాను 130 సీట్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలువబోతుందని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జోస్యం చెప్పారు. సోమవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన పట్టణంలోని 34వ వార్డులో ప్రచారం చేశారు. వార్డు కౌన్సిలర్ వరలక్ష్మి, మునిసిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవిలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 34వ వార్డులో ప్రజల నుంచి తమ పార్టీకి అపూర్వ స్పందన లభించిందన్నారు. ఈ వార్డులో హిందూ, ముస్లిం మతాలకు చెందిన పేద, మధ్యతరగతి వర్గాలు ఎక్కువ కుటుంబాలు ఉన్నాయన్నారు. ఈ వార్డులో 33 కోట్ల 66 లక్షలు రూపాయలు జగనన్న సంక్షేమ ఫలాలు అందాయన్నారు .అలాగే ఒక కోటి 20 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మరో 14 లక్షల రూపాయల పనులు జరుగుతున్నాయి అన్నారు. తమ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేద మధ్యతరగతి వర్గాల ప్రజల నుంచి తమకు సంపూర్ణ మద్దతు లభిస్తుంది అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. దాదాపు 300 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నియోజక వర్గంలో రహదారులు వేశామన్నారు. 52 కోట్ల రూపాయలతో పెన్నా నదిపై కొత్త వంతెన నిర్మిస్తున్నామని, 53 కోట్ల రూపాయలతో కొత్తగా కూరగాయల మార్కెట్ ను నిర్మాస్తున్నామన్నారు. అలాగే ఐదు కోట్ల రూపా యలతో గాంధీ మునిసిపల్ పార్కును పూర్తిస్థాయిలో అధికరించా మన్నారు. ఐదు కోట్ల రూపాయలతో బస్టాండు పూర్తిగా ఆధునిక రిస్తున్నా మన్నారు. రానున్న కాలంలో కూడా ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కావాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్మో హన్ రెడ్డిని, కడప ఎంపీగా అవినాష్ రెడ్డిని, ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ వద్ద ధర్నా




ప్రొద్దుటూరు అర్బన్ మేజర్న్యూస్ : ఎన్నికల బాండ్లు బయటపెట్టేవరకు 2024 సార్వత్రిక ఎన్నికలు జరపవద్దని ప్రొద్దుటూరు స్టేట్ బ్యాంకు వద్ద సోమవారం ఉదయం సిపిఎం ధర్నా ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం కార్యదర్శి సత్య నారాయణ మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల వివరాలలో వెంటనే బయట పెట్టాలని అన్నారు 80 మంది రిటైర్ ఐఏఎస్ అధికారులు ఎన్నికల సంఘాన్ని ఈ బాండ్ల ప్రక్రియను అంతా అందజేసే వరకు ఎన్నికలు వాయిదా వేయాలని ఎలక్షన్ కమిషన్కు లేక కూడా రాశారు కావున దీనివల్ల పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి ఈ బాండ్ల రూపంలో వచ్చిన డబ్బుతో ఎన్నికలను శాసించ డమే కాకుండా పెద్ద ఎత్తున ఆస్తులు కూడా పెట్టుకుంటున్నారని అటువంటి బాండ్లను బహిర్గత పరచాలని డిమాండ్ చేశారు మార్చి ఆరో తేదీ లోపల ఆ వివరాలలో ఎన్నికల సంఘానికి అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించగా ఈ గడువు ముగియడానికి ఒక రోజు ముందు అంటే ఎన్నికల బాండ్లను రద్దు చేసిన 17 రోజుల తరువాత స్టేట్ బ్యాంకు తమకు జూన్ 30 వరకు గరువు కావా లంటూ సుప్రీంకోర్టుకు దరఖాస్తు చేయడము ఎంత మాత్రమూ సమర్థ నీయము కాదని అన్నారు ఏప్రిల్ చివర్లో ఎన్నికలు ముగుస్తున్నాయి మీరు జూన్లో వివరాలు ఇస్తామనడం సమంజసం కాదని అదే ఫాలో కావాలను కుంటే ఎన్నికల షెడ్యూల్ ను వాయిదా వేయాలని జూన్ 30 తర్వాతనే ఎన్నికలు జరపాలని అన్నారు ఈ బాండ్ల ప్రక్రియ బయట పెట్ట డానికి పది నిమిషాల్లో టైం సరిపోతుందని మాజీ ఆర్థిక కార్యదర్శి సుభాష్ గార్కో వంటి బ్యాంకింగ్ రంగ నిపుణులే చెప్పారని అన్నారు ఈ ధర్నాలో సిపిఎం నాయకులు చెన్నారెడ్డి మధు కిరణ్ బాలసుబ్బయ్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం రాములమ్మ లక్ష్మీదేవి మల్లికబాను తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలి

### ఒక్కో అంగన్వాడి కేంద్రం నుంచి మూడు వేల రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్న సిడిపివోలు. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి జి రమణయ్య

జమ్మలమడుగు, మేజర్న్యూస్ : కడప జిల్లాలో స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ జరుగుతున్న అవినీతిపై దందాపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించిఅవినీతికి దందా కు ఆద్యం పోస్తున్న సంబంధిత ఐసిడిఎస్ జిల్లా అధికారిపై , ఐసిడిఎస్ ప్రాజెక్టులో సిడిపిఓ లపై చర్యలు తీసుకోవాలి. అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి జి రమణయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ కోసం అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కోసం, చిన్నారుల అవసరాల నిమిత్తం, గర్భిణీ బాలింతల అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో అంగన్వాడి కేంద్రానికి మూడు వేల రూపాయలు విడుదల చేయడం జరిగింది. అయితే ఈ డబ్బులను అంగన్వాడి కేంద్రం మరమ్మత్తులు, ప్లేట్లు గ్లాసులు, ఈ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని , ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్లు ఏర్పాటు చేయడం కోసం, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేస్తే, అయితే ఈ 3 వేల రూపాయలు కూడా సంబంధిత అంగన్వాడీ కేంద్రం కార్యకర్త అకౌంట్లో జమ చేయడం జరిగింది. ఇదే అలుసుగా తీసుకొని, జిల్లా స్థాయి అధికారి అండదండలతో జమ్మలమడుగు ప్రొద్దుటూరు మైదుకూరు ముద్దనూరు కడప ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివోలు అంగన్వాడి కార్యకర్త అకౌంట్లో పడిన 3000 రూపాయల డబ్బులను తిరిగి ఇవ్వాలని హుకుం జారీ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడడం జరుగుతోంది. దీనిపై జిల్లా కలెక్టర్ చొరవ చూపి , అంగన్వాడి కేంద్రాల మరమ్మతుల కోసం, చిన్నారుల ఆలన పాలన కోసం రాష్ట్ర ప్రభుత్వం 2020-2021 సంవత్సరంలోవిడుదల చేసిన నిధుల లో కూడా జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అవినీతి అక్రమాలు జరిగాయని, అనేక దపాలుగా జిల్లా అధికారి కి వినతి పత్రాలు ఇవ్వడంతో ,గౌరవ ఐసిడిఎస్ పిడి 25-8-2023,30-8-2023 తేదీలలో



విచారణ జరిగింది. ఈ విచారణలో మేము ఆధారాలు సమర్పించడం జరిగింది. అయితే గౌరవ పీడీ అవినీతి జరిగిన మాట వాస్తవమే, సంబంధిత సిడిపిఓ , ఆ నిధులకు సంబంధించిన సమాచారం ఇవ్వలేదని చెబుతూ, తాను జరిపిన ఎంక్వయిరీ రిపోర్టును ఉన్నతాధికారులకు సమర్పించకుండా, అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారులను కాపాడడం జరుగుతోంది. ఆ విచారణ రిపోర్ట్ను బయటపెట్టి, ఇప్పుడు అంగన్వాడి కేంద్రాల నుంచి వసూలు చేస్తున్న 3000 రూపాయల డబ్బులను తిరిగి వారికే ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ వసూళ్లకు పాల్పడిన అధికారుల పైన తక్షణం చర్యలు తీసుకోవాలని, గౌరవ జిల్లా కలెక్టర్ ను కోరుకుంటున్నాము. అన్నారు

## అసోసియేషనుకు ఐదు కుంటలు స్థలం కేటాయిస్తాం

### ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరైన సీనియర్ సిటిజన్లు, - మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా హామీ

మదనపల్లె, మేజర్న్యూస్: పట్టణంలోని బెంగుళూరు రోడ్డు జీఅర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,మదనపల్లి అధ్యక్షులు ఎన్.ముని గోపాల కృష్ణ,కార్యదర్శి కరుణాకర్,గౌరవ అధ్యక్షులు మునిరత్నమయ్య, ఉపాధ్యక్షులు జగన్ మోహన్,వైశ్యా బ్యాంకు రమణ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీగా పదోన్నతి పొందిన శ్రీనివాసులు చౌదరిని,మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషాచే శాలువ,పూలమాలతో ఘనంగా సన్మానించారు.గౌరవ సలహాదారులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు డీయస్పీ శ్రీనివాసులు చౌదరి మదనపల్లి పట్టణంలో అందించిన సేవలను వివరించారు. మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లకు దృష్టి అగర్వాల్ కంటి వైద్యశాల వారి ఆధ్వర్యంలో ఆప్తమిస్ట్ ఇమ్మానుయల్,120 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.గౌరవ అధ్యక్షులు మునిరత్నమయ్యు ఉచిత కంటి వైద్యశిబిరం గురించి,శ్రీనివాసులు డీఎస్పీ చేసిన సేవలను కొనియాడారు. కార్యదర్శి కరుణాకర్ గతమాసపు నివేదిక చదివి వినిపించారు.ఢిల్లీ యూనివర్సిటి ప్రొఫసర్ చంద్రశేఖర్,ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ నాయకులు శ్రీనివాసులు, తిమ్మయ్య ద్వారకనాథ్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఐదు కుంటల స్థలము సీనియర్ సిటిజన్స్




అసోసియేషనుకు,ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ సంఘం సమావేశాలు జరుపుకోవడానికి,కమ్యూనిటి భవనాన్ని నిర్మించుకోవడానికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మూర్తి,సికిందర్,రామ చంద్రయ్య, నాగరాజు,కృష్ణ కుమార్,ధనలక్ష్మి,సరస్వతి,ఎన్.వి.నాయుడులు పాల్గొన్నారు. స్వచ్ఛంధ సంస్థలకు ఆర్బిఐ తరపున పూర్ణిమ,ప్రసాద్,డాన్స్ స్కూల్ పూర్ణిమ, జగన్మోహన్,మేదర సంఘం సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

## వైసిపి నుండి టిడిపిలోకి 40 కుటుంబాలు చేరిక

మైదుకూరు మేజర్ న్యూస్ : మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలం అన్నవరం గ్రామపంచాయతీ వెంగన్న గారి పల్లి గ్రామం నందు వైయస్సార్సీపీ నాయకులు డి వెంకటసుబ్బారెడ్డి, కొళాయి రెడ్డి, కొండారెడ్డి, గువ్వల ఎల్లారెడ్డి, బాలసుబ్బా రెడ్డి, నరసింహారెడ్డి, రామాంజనేయ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి రాజగోపాల్ రెడ్డి, రాజారెడ్డి, నడిపి ఎల్లారెడ్డి, రామసుబ్బారెడ్డి వీరితోపాటి అనుచర వర్గం దాదాపు 40 కుటుంబాలు వైయస్సార్సీపి నుండి తెలుగుదేశం పార్టీ లోకి మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడమైనది. ఈ కార్యక్రమంలో చాపాడు మండల అధ్యక్షుడు పల్లవోలు సుధాకర్ రెడ్డి, లోకేష్, రామసుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, అన్నవరం సత్యం, అమర్ , సుబ్బారెడ్డి, సుధాకర్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి - పుట్టాలి



ఖాజీపేట, మేజర్న్యూస్: ఖాజీపేట పంచాయతీ పరిధిలోని బిసి కాలనీ, భీచువారిపల్లి రోడ్డుల లో సోమవారం సాయంత్రం మైదుకూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ ఇల్లు ఇల్లు తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఇందుకోసం ప్రజలందరూ తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. అదేవిధంగా నేను రెండుసార్లు ఓడిపోయాను ఒకసారి నాకు అవకాశం ఇవ్వాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. పుట్టా సుధాకర్ యాదవ్ గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసినటువంటి మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ గ్యారంటీలను కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి పథకాల గురించి బీసీ డిక్లరేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, నాగ శివారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లు నంద్యాల సుబ్బయ్య, వీరయ్య, చిన్నా,జలీల్ అహ్మద్, సిద్ధారం ఖదిరుల్లా, హర్షద్, కమలాపురం ఫరూఖ్ , మునీర్, కేకే బ్రదర్స్ , పుల్లయ్య నాయుడు, దాసరి శ్రీనివాసులు, దామోదర్ రెడ్డి, రామసుబ్బయ్య, దాసరి వెంకటేశ్వర్లు, గోవిందు సుబ్బయ్య, బండి వెంకటేష్,,అచ్చుకట్ల జిలాన్, జండాల మహబూబ్ భాష, హబీబ్, నాగార్జున, జానకి రామ్ అంకాల్ , పిచ్చినాయుడు, రమణ, మామిళ్ళ కృష్ణారెడ్డి,బుజ్జిరెడ్డి, రెడ్యం వెంకట రామిరెడ్డి, కమలాపురం గౌస్, దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, హరినాథ్ రెడ్డి, రెడ్యం రవీంద్రారెడ్డి, సర్పంచ్ వెంకట సుబ్బయ్య, గంగవరం కిషోర్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, తదితర తెదేపానేతలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

## వైకాపా విముక్త ఏపీ కోసమే భాజపాతో పొత్తు



మదనపల్లె, మేజర్న్యూస్ : మాజీ శాసనసభ్యులు,మదనపల్లె నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆదేశాల మేరకు మదనపల్లె పట్టణ అధ్యక్షులు జోళపాలెం భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన,బీజేపీల కలయిక చారిత్రాత్మకమైందన్నారు.తెలుగుదేశం, జనసేన,బీజేపీల కూటమిని పార్టీ సభ్యులుగా తామంటా స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా చంద్రబాబు నాయుడు పొత్తు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.వైసీపీ నిరంకుశ పాలనను సాగనంపడానికి కలిసి పోటీ చేయడం జరుగుతోందని పేర్కొన్నారు.జగన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని ఆందోళన వ్యక్తం చేశారు.జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలు,ఎస్సీ,ఎస్టీలపై దాడులు జరిగాయన్నారు.బీసీలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు లాంటిందని జయహో బీసీ కార్యక్రమం ద్వారా మరోసారి రుజువైందని చెప్పారు.అరాచక జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు మూడు పార్టీలు కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నాయిని స్పష్టత నిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం,తులసీధర్ నాయుడు, కత్తి లక్ష్మన్న,సికిందర్,బావాజాన్,దాదు,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం





బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు పట్టణంలో ఆదివారం గంటలకు రాఘవేంద్ర కళ్యాణమండపంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఆర్యవైశ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజవర్గం యువనేత రీతీష్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండి రాకేష్ బద్వేలు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్న పాల్గొన్నారు.ఈసందర్భంగా యువనేత వితిసి రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఆటవిక పరిపాలన సాగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం తన పదవిని కాపాడుకునేందుకు నా ఏసీలు నా ఎస్టీలు నా బీసీలు అని బడుగు బలహీనవర్గాలను మభ్యపెడుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల వారిని ఇబ్బందులు గురిచేయడం అక్రమ కేసులు బనాయించడం హత్య రాజకీయాలు చేయడం ఆర్యవైశ్య వ్యాపారులను సైతం ఇబ్బంది కలిగించి ప్రతినిత్యం అరాచక పాలనతో ఇసుక దోపిడి మద్యం మాఫియా మైనింగ్ మాఫియాలతో భూ ఆక్రమణలతో వైసిపి నాయకులు చెల్లరేగిపోతున్నారని ఈ అక్రమ అరాచక పాలన పోవాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. దౌర్జన్యాలతో ప్రజలను ఇబ్బంది పెట్టే ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించి తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ అరాచక వైసిపి పార్టీ నుండి అమాయక ప్రజలను వ్యాపారులను కాపాడుకుంటామని వృద్ధులు మహిళలు యువకులకు అన్ని వర్గాల వారికి అండగా ఉంటూ సంక్షేమం అందించడమే మా లక్ష్యం అన్నారు. కష్టజీవులైన మనకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది గోరంత మన నుంచి లాక్కున్నది కొండంత అన్నారు.ఈప్రభుత్వంలో నిత్యవసర వస్తువులు చుక్కలన%శీ%టాయని పన్నుకోట్లకు కరెంటు చార్జీల మోతలకు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు బలైపోయామన్నారు ప్రతి ఒక్కరూ గమనించి ఒక్క ఛాన్స్ మాయతో మనకు జరిగిన అన్యాయాన్ని మరొకసారి జరగకుండా జాగ్రత్త పడదామని మాయమాటల ముఠా ఓట్ల కోసం మళ్లీ మన వద్దకు వస్తారని దుర్మార్గపు వైసీపీ పార్టీకి రేపు జరగబోయే ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే బద్వేల్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని అన్నారు టిడిపి అభ్యర్థి బోజ్జా రోషనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలోసీనియర్ న్యాయవాది పివిఎన్ ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కనుమర్లపూటి ప్రసాద్ వడ్లపూడి నాగభూషణం సింగసాని విజయకుమార్,సముద్రాల శ్రీనివాసులు భూపాలం నాగరాజారావు బెస్తమల్ల సునీల్ కుమార్ జూటూరు నాగరాజు కొప్పర్తి రాధాకృష్ణ బొమ్మడాలసుబ్బరాయుడు వందవాసి రమణతెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిద్ధం సభల ఖర్చు ప్రజల డబ్బే కదా జగన్ రెడ్డి.!

### టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు - వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకే మూడు పార్టీల పొత్తు



రాజంపేట మేజర్ న్యూస్ : వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిన జగన్ రెడ్డి కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడురన్నారు. ఇప్పటికే కల్తీ మద్యంతో దాదాపు 30 వేల మంది మరణించారని నాసిరకం మద్యంలో జగన్మోహన్ రెడ్డి కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించాడన్నారు.అంతేకాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత 3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి,నేటి వరకు ఆహామీని నిలబెట్టుకో లేదన్నారు.అంతేకాకుండా వారం రోజుల్లో రద్దు చేస్తానన్న సిపిఎస్ నేటి వరకు దాని ఊసే లేదన్నారు.నాడు తెలుగుదేశం పార్టీ ఉచిత ఇసుకను అమలు చేస్తే,నేడు జగన్ రెడ్డి పాటు మంత్రులు ఎమ్మెల్యేలు అక్రమ ఇసుక సరఫరాపై వేలకోట్ల రూపాయల కుంభకోణం చేశారని తద్వారా 40 లక్షల మంది భవన కార్మికుల పొట్టగొట్టారన్నారు.ఎన్నికలకు ముందు పాదయాత్ర సమయంలో అమ్మ ఒడి విధానంపై చిలక పలుకులు పలికిన జగన్ రెడ్డి నేడు ఒకరికే ఇస్తూ అది కూడా 13,000 రూపాయలే ఇచ్చాడన్నారు.గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో 16 లక్షల మందికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలు చేయగా నేడు దాన్ని జగన్ 9 లక్షల మందికి కుదించి 7 లక్షల మంది విద్యార్థులకు నష్టం కలిగించాడని జగన్ మోహన్ రాజు విమర్శించారు.అంతేకాకుండా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించాడని,అన్నా క్యాంటీన్ నిరుద్యోగ భృతి,సంక్రాంతి చంద్రన్న కానుకలు వంటి సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి రద్దు చేశాడని,ఒకే కుటుంబం పై ఎనిమిది లక్షల అప్పు భారం మోపాడని,ఇచ్చేది గోరంత దోచుకునేది కొండంత అని అయన ఎద్దేవా చేశారు.అదేవిధంగా వైసిపి ప్రభుత్వ అరాచక విధానాలను ప్రశ్నించిన దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల వారిపై దాడులకు తెగబడ్డారని,జగన్ రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని ఈసందర్భంగా జగన్ మోహన్ రాజు గుర్తు చేశారు.అదేవిధంగా అధికారంలోకి వచ్చాక 25 లక్షల పక్కా ఇల్లు పేదలకు ఉచితంగా నిర్మిస్తానని మాట ఇచ్చిన జగన్ రెడ్డి నేడు మాట తప్పి ఇంటి నిర్మాణాల పేరుతో అప్పులు చేసి 7 వేల కోట్ల కుంభకోణం చేశాడని తెలియజేశారు.జగన్మోహన్ రెడ్డికీ నిజంగా ప్రజా బలం ఉంటే ప్రతిపక్షాల ఐక్యతను చూసి ఎందుకు భయపడుతున్నారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల ఐక్యతతో జగన్ రెడ్డి అక్రమాలు సాగవని మరోసారి ప్రజలను మోసం చేయడానికి వందల కోట్లు ఖర్చు చేసి జనాలు లేనప్పటికీ సిద్ధం,సిద్ధం అంటూ బహిరంగ సభలో నిర్వహిస్తురాన్నారు.

# అనాధలకు అండగా నిలవడం చాలా గొప్ప విషయం



కాశినాయన, మేజర్‌న్యూస్: సమాజంలో అనాధలకు పేదలకు అండగా నిలిచి వారికి సేవ చేయడం చాలా గొప్ప విషయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ డి విజయ జ్యోతి పేర్కొన్నారు. సోమవారం కాశినాయన మండలంలోని ఓబులాపురం సమీపంలో గల వివేకానంద అనాధాశ్రమంలో అక్కడ ఉన్న వృద్ధులకు ఆమె పండ్లు బెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఇప్పుడు ఎంతోమంది తల్లిదండ్రులకు భోజనము పెట్టకుండా వదిలేస్తున్నారని ఏ ఆధరువు లేకుండా నిలబడిపోయిన అనాధలకు ఈ యొక్క ఆశ్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఇక్కడ పనిచేస్తున్న ఆశ్రమ వ్యవస్థాపకుడు రామకృష్ణారెడ్డి చేస్తున్న కృషి సేవలు ఎంతో గొప్పవని ఆమె రామకృష్ణారెడ్డిని అభినందించారు ఆయన సతీమణి రామ తులసమ్మ అక్కడే ఉండి వారికి సేవలు చేస్తూ వారి ఆరోగ్య విషయాల్లో కూడా చాలా చురుగ్గా పాల్గొంటూ ఆమె ఎల్లవేళల వారికి సేవ చేస్తూనే ఉందన్నారు ఈ యొక్క ఆశ్రమంలో ఇక్కడ ఉన్న వృద్ధులకు నా వంతు ఎల్లప్పుడూ సహాయం చేస్తూనే ఉంటానని ఆమె తెలిపారు అక్కడ ఒక వృద్ధురాలు నాకు చెవిటి మిషన్ కావాలని ఆమెను కోరారు ఆమె దానికి స్పందిస్తూ తీపిస్తానన్నారు వ్యవస్థాపకుడు రామకృష్ణారెడ్డి ఆమెకు శాలువతో చిన్న సన్మానం చేసి ఒక మెమొంటో కూడా అందజేశారు

# జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ అభివృద్ధికి సహకరించిన దాతలకు అభినందనలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు నియోజకవర్గం లోని దువ్వూరు మండలం జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్ నందు టెన్త్ క్లాస్ విద్యార్థుల ఫేర్వెల్ డే సందర్భంగా స్కూల్ పరిసరాల అభివృద్ధికి కళాశాల ఉపాధ్యాయులు ఆర్థికంగా పాటుపడినందుకు మైదుకూరు మేధా విద్యాసంస్థల మేధా డిఫెన్స్ అకాడమీ అధినేత చిన్నంశెట్టి నరసింహులు, వి ఆర్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వెంకటరమణ, శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ భూమి రెడ్డి రవి కళ్యాణ్ గారికి దువ్వూరు జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ నందు ఉపాధ్యాయులు గౌరవప్రదంగా ఆహ్వానించి విద్యార్థులకు పరిచయం చేసి సభ మండపము నందు అతిథులను అభినం దిస్తూ మెమొంటో అందించి దుశ్యాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధి పనుల్లో తమకు తోచినంత సహాయం మైదుకూరు కళాశాల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్, స్కూల్ లకు అవసరానికి సహాయపడినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# బలిజ సంక్షేమానికి కృషి చేస్తా

### రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.వి. రమణ



రాజంపేట మేజర్‌న్యూస్ : రాష్ట్ర బలిజ సంక్షేమానికి, అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా నని బలిజ సేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్ వి రమణ అన్నారు. ఈ మేరకు బలిజ సేన వ్యవస్థా పక అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ తన మీద నమ్మకంతో రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమిం చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.సంస్థ ఆశయాల లక్ష్యసాధనకు పనిచేస్తూ ముందుకు సాగుతూ,అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి బలిజల ఐక్యత కోసం శక్తి వాంఛన లేకుండా కృషి చేస్తా అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి బలిజల సంక్షేమానికి, అభివృద్ధికి, ఐక్యతకు అన్నివేళలా అందుబాటులో ఉంటానన్నారు.

# కోమన్నోతల ఆర్టీసీ బస్సులో కిక్కిరిసిపోతున్న ప్రయాణికులు



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని కోమన్నోతల టూ పులివెందుల వెళ్లి ఆర్టీసీ బస్సు లో ఉదయము మరియు సాయంత్రము వెళ్లే బస్సులో స్టూడెంట్లు మరియు ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతూ వెళుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. బస్సు నిండా సీట్లు నిండి మధ్య ఖాళీ ప్లేస్ లో కూడా గ్యాప్ లేకుండా నిలబడుకొనున్న విద్యార్థులు మరియు ప్రయాణికులు అలాగే డోర్ దగ్గర స్టూడెంట్స్ కాలు పెట్టే సందు కూడా లేకుండా డోరు పట్టుకొని ఏలవడం అలాగే బస్సు టాప్ పైన కూడా నిండి ఉండడం చాలా ఇబ్బందిగా ఉందని స్టూడెంట్ తల్లిదండ్రులు పిల్లలు ఇంటికి వచ్చేవరకు భయాందోళనకు చెందుతున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. ప్రయాణికులు కూడా ఇంత చార్జీలు అయినా కూర్చునే సదుపాయం కూడా లేక ఇబ్బంది పడుతున్నామని వెంటనే ఆర్టీసీ వారు స్పందించి ఉదయం, సాయంత్రం,స్టూడెంట్ కు మాత్రం స్పెషల్ బస్సు సౌకర్యం కల్పించాలని అటు స్టూడెంట్ ఇటు ప్రయాణికులు తెలిపారు.

## కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి




సుండుపల్లె, మేజర్‌న్యూస్ : సోమవారం మండల కేంద్రంలో లిటిల్ పవర్ స్కూల్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించారు. తరువాత పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థిని విద్యార్థులు అలరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలి



సుండుపల్లె, మేజర్‌న్యూస్ : ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి గర్భిణీలు బాలింతలు వచ్చి అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి హసన్ వలి కోరారు సోమవారం మండల కేంద్రంలోని సాయన్న గారి పల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీలలో అందించే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి, మహిళా పోలీస్ మమత అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన సుందరకాండ సప్తాహ పారాయణం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ అగస్త్యేశ్వరాలయంలో 5వ తేదీ నుంచి జరిగిన సుందరాకాండ సప్తాహం పారాయణ సోమవారం తో ముగిసింది. చివరి రోజు కార్యక్రమాలు హైదరాబాద్ గండ్లూరి వీరప్రతాపరెడ్డి, లక్ష్మీ దేవి వారి ఆధ్వర్యంలో పోలాడగడు శ్రీనివాస్ స్వామీజీ అనుగ్రహంతో ఒంటిమిట్ట ఆలయ అర్చక స్వాములచే శ్రీ సీతా రామ కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులు స్వామి వారికళ్యాణంతో పాల్గొని స్వామి అమ్మ వార్ల కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ ఈఓ, అసిస్టెంట్ కమిషనర్ శంకర బాలాజీ, చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## అల్లాహ్‌ను పూజించే వారికి సహకరిస్తే అల్లాహ్ దయ వుంటుంది

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అల్లాహ్ ను పూజించే వారికి సహకరిస్తే అల్లాహ్ దయ తన వుంటుందనేదే తన స్వార్థం అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ నందు ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఇమాంలు, మౌజన్ లకు ఇంటి స్థలాలు గుర్తించి వారికి పట్టాలు అందజేసి, ఇంటి నిర్మాణానికి 1.80 కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి, 1 కోటి రూపాయలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్వయంగా అందించేందుకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ముందుకు వచ్చిన నేపథ్యంలో ఆయనను ముస్లిం మత పెద్దలు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన దాదాపు 62 మంది ఇమాంలు, మౌజన్ లకు ఇళ్ల స్థలాలు మంజూరైతే, వారికి స్థలాలు చూపడంలో అప్పటి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, తర్వాత టిడిపి పాలకులు పట్టించుకోలేదన్నారు. వారికి ప్రజలు కేవలం ఓటర్లు మాత్రమే అని, వారి సమస్యల పరిష్కారానికి ఏ మాత్రం కృషి చేయరని విమర్శించారు. ఈ విషయమై వైసీపీ ముస్లిం కౌన్సిలర్లు, నాయకుల ఆధ్వర్యంలో ఇమాంలు,మౌజన్ లు తనను కలిసిన నేపథ్యంలో తాను అధికారులతో కలిసి డ్రోన్ టెక్నాలజీ ద్వారా వారి స్థలాలను గుర్తించి వారికి అందజేశానని వివరించారు. ఈ పనికి అల్లాహ్ తనను ఎంచుకోవడం ఆనందకరమన్నారు. తాను ఇది ఓట్ల కోసం



కాదని, కేవలం అల్లాహ్ కరుణ తనపై, తన కుటుంబంపై వుండటంకోసం చేశానని తెలిపారు. ఇస్లాం అంటే శాంతి, ముస్లిం లంటే ప్రేమ అని, వారు ధర్మం వైపు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సి. ఎస్. ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు జిలానీ బాష, కమాల్ బాష, వైసీపీ నాయకులు పాలగిరి ఖాజా, నూరీ, ఫరీద్ బాష, హిదాయత్, ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## బహుజనుల ధర్మ పోరాట సభ విజయవంతం

ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రాజకీయం వేడెక్కిందని, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పొత్తులు, మేనిఫెస్టో ల గురించి చర్చలు జోరందుకోగా, ప్రధాన రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాయని భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక టీటీడీ కళ్యాణమండపం నందు కరుణాకర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన బహుజనుల ధర్మ పోరాట సభకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఏ పార్టీ కూడా రైతులకు న్యాయం చేయలేదని, యువతకు విద్య ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, మహిళా సాధికారత దిశగా వారికి ఆర్థిక స్వాతంత్రం ఇచ్చిన దాఖలాలు లేవని ఆయన అభిప్రాయపడ్డారు. మోసపూరిత మాటలతో మభ్యపెట్టి ఓట్లు దండుకుంటున్నారే తప్ప బహుజనులకు తగిన న్యాయం చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆ పార్టీ ప్రొద్దుటూరు అభ్యర్థి కరుణాకర్ యాదవ్ మాట్లాడుతూ, గడచిన దశాబ్ద కాలంగా తాను జర్నలిస్టుగా పనిచేస్తుండగా, రాజకీయాలు నచ్చని తాను రాజకీయాల వైపు దృష్టి సారించేలా అగ్రకులాల ఆధిపత్యం తన దృష్టిని రాజకీయాల వైపు మళ్ళించాయని, రానున్న రోజుల్లో అగ్రవర్ణాల పెత్తనం ఇక చెల్లదని, బహుజనులకు పెద్దపీట వేసి అధికార దిశగా అడుగులు వేస్తామని ఆయన అన్నారు. గతంలో తాను బీసీలకు కుర్చీలపై అగ్రవర్ణాల పెత్తనం బ్యానర్ వేసినందుకు బెదిరింపులు కూడా వచ్చాయని, తనపై తప్పుడు కేసులు బనాయించాలని కుట్ర




జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదని, తప్పుడు కేసులు తనపై నమోదు చేసిన అధికారి కోర్టు మెట్లు ఎక్కక తప్పదని హెచ్చరించారు. ఇలాంటి సందర్భంలోనే తాను రాజకీయాల వైపు అడుగులు వేయవలసి వచ్చిందని, పూలే, అంబేద్కర్ కలలుకన్న రాజ్యం కావాలని ఆకాంక్షిస్తూ, అగ్రవర్ణ కులాలైన కమ్మ రెడ్లు ఒకవైపు ఉండి ఎస్సీ ఎస్టీ బీసీలు మరోవైపున అధికారం కోసం పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఆయన అభిప్రాయపడుతూ, కులగనన చేసి ప్రధాన పార్టీలు ఇప్పటికైనా సీట్లు కేటాయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాజంపేట ఇంచార్జ్ ఆకుల నరసయ్య, పలువురు పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్

### ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

కడప క్రైం, మేజర్‌న్యూస్ : ప్రజలు స్వేచ్ఛగా , నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారని జిల్లా ఎస్పీ శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్ గారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు , ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజ లకు జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాం గం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం, వీరపునాయని పల్లి (జి.ఆర్ పల్లి) పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ గ్రామాలయిన మొయిళ్ల చెరువు, పాయసం పల్లిలలో కేంద్ర సాయిధ బలగాలైన "సశస్త్ర సీమా బల్" సిబ్బంది తో కలిసి వి.ఎన్ పల్లి ఎస్.ఐ కె. వెంకట్ రెడ్డి, సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్ తో పాటు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

## బద్వేల్ లో మళ్లీ వైసీపీ జెండా ఎగరవేయాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ సుధా -ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం లోని కొండూరు గ్రామంలో సోమవారం బద్వేల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిలు ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటి ఇంటికి తిరిగి వైసిపి ప్రభుత్వం లో అమలు చేసినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ , కొండూరు పంచాయతీలోని 3 కోట్లతో టీబి రోడ్ల పనులను బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి లు ప్రారంభించారు అలాగే రూ.20 లక్షలతో నిర్మించినటువంటి రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ప్రారంభించారు. అనంతరం బూత్ కన్వీనర్లతోపాటు పార్టీ నాయకులు కార్య కర్తలతో సమావేశం నిర్వహించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభు త్వాన్ని అఖండ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి, కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, అట్లూరు మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి, బాలమునిరెడ్డి రామకృష్ణారెడ్డి , రొండ మల్లికార్జునరెడ్డి , మాధవరెడ్డి సూరారెడ్డి , సచివాలయ కన్వీనర్ మల్లికార్జున రెడ్డి బాలకృష్ణారెడ్డి, గజ్జల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.